వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 కశింకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 47 విశాఖపట్నం, 24 నవంబరు 2022 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ప్రజలకు మంచి చేస్తేనే ఆదరిస్తారనే మెసేజ్ వెళ్లాలి : సీఎం



**శ్రీకాకుళం:** రాజకీయమంటే జవాబుదారీతనం.. ప్రజలకు మంచి చేస్తేనే ఎవరినైనా ఆదరిస్తారనే మెసేజ్ పోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబులా దుష్టచతుష్టయాన్ని నేను నమ్ముకోలేదు. నేను దేవుడిని, ప్రజలను నమ్ముకున్నానని చెప్పారు. మీ ఇంటిలో మంచి జరిగిందా.. లేదా.. ఇదే కొలమానం పెట్టుకోండి. మంచి జరిగితే మీ బిడ్డకు అండంగా ఉండండి అని సీఎం జగన్ కోరారు. ఆధునిక డిజిటల్ రెవెన్యూ రికార్డులు సిద్ధమైన గ్రామాల్లో రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం జగన్ బుధవారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రీయంగా భూసర్వే చేపడుతున్నాం. 17వేలకు పైగా రెవిన్యూ గ్రామాల్లో భూములు సర్వే చేస్తున్నాం. రెండేళ్ల కొంద గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించాం. తొలి దశలో రెండు వేల రెవిన్యూ గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన జరిగాయి. 7,92,238 మంది రైతులకు భూహక్కు పత్రాలు అందించాం. ఫిబ్రవరిలో రెండో దశలో 4వేల గ్రామాల్లో సర్వే. మే 2023 కల్లా 6వేల గ్రామాల్లో భూహక్కు పత్రాలు. ఆగస్ట్, 2023 కల్లా 9వేల గ్రామాల్లో సర్వే పూర్తి అవుతందని సీఎం జగన్ తెలిపారు.

**అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా మార్కింగ్**

వచ్చే ఏడాది చివరి నాటికి రాష్ట్రమంతటా సమగ్ర సర్వే పూర్తవుతుంది. సివిల్ కేసుల్లో ఎక్కువ భూవివాదాలే. సరైన వ్యవస్థ లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారు. ఆ పరిస్థితులను మార్చాలని అడుగులు ముందుకు వేస్తున్నాం. రాష్ట్రమంతటా భూములకు కొలతలు వేసి అక్షాంశ, రేఖాంశాల ఆధారంగా మార్కింగ్ ఇస్తాం. ప్రతి కమతానికి ఒక ఐడెంటిఫికేషన్ నంబర్ ఇస్తాం. హద్దు రాళ్లు కూడా పాతి రైతులకు భూహక్కు పత్రం ఇవ్వబోతున్నాం.

**క్రయవిక్రయాలన్నీ గ్రామాల్లోనే**

దేశంలో ఎక్కడాలేని విధంగా ఇక్కడ సర్వే చేస్తున్నాం. సర్వే కోసం 13,849 మంది సర్వేయర్లను నియమించాం. రూ.1000 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టాం. సర్వే పూర్తయ్యాక భూ హక్కు పత్రాలను రైతుల చేతుల్లో పెడతాం. క్రయవిక్రయాలన్నీ గ్రామాల్లో జరిగేలా కొత్త మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. మన గ్రామాల్లోని సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ఎవరూ మోసం చేయడానికి వీల్లేకుండా వ్యవస్థను మార్చుతున్నాం. లంచాలకు ఎక్కడా తావులేదు అని సీఎం జగన్ పేర్కొన్నారు.

**పాలనలో విప్లవాత్మక మార్పులు**

సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేశాం. కుప్పం సహా 25 కొత్త రెవిన్యూ డివిజన్లు ఏర్పాటు చేశాం. మూడు ప్రాంతాలు బాగుపడేలా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. గత ప్రభుత్వ రంగంలో 11 మెడికల్ కాలేజీలుంటే ప్రస్తుతం మరో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నాం. రైతన్నల కోసం భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాం.

**ఆ దుష్టచతుష్టయాన్ని ఏమనాలి?**

తనకు తాను పార్టీ పెట్టుకుని అధికారంలోకి వస్తే ఎంజీఆర్, ఎన్టీఆర్, జగన్ అంటారు. కూతురునిచ్చిన మామ పార్టీని కబ్జా చేస్తే వాళ్లను చంద్రబాబు అంటాం. ఎన్నికలపుడు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసేది చంద్రబాబు. అలాంటి చంద్రబాబుకు వత్తాసు పలుకుతున్న దుష్టచతుష్టయాన్ని ఏమనాలి?. మోసం చేసే చంద్రబాబులాంటి వారికి మళ్లీ అధికారం ఇవ్వొద్దు.

పరాయి వాడి ఆస్తిని ఆక్రమిస్తే కబ్జాదారుడు అంటారు. పరాయి స్త్రీమీద కన్ను వేసి ఎత్తుకుపోతే రావణుడు అంటారు. రావణుడిని సమర్థించిన వాళ్లను రాక్షసులు అంటున్నాం. దుర్యోధనుడిని సమర్థించిన వారిని దుష్టచతుష్టయం అంటాం. మామకు వెన్నుపోటుపొడిచి సీఎం కుర్చీని లాక్కుని, ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని సమర్థిస్తున్న ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5, పవన్‌ను మరి ఏమనాలి? అని సీఎం జగన్ ప్రశ్నించారు.

**నిర్విరామంగా మహాయజ్ఞం**

రీ సర్వే మహాయజ్ఞంలో సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు, ఉద్యోగులు అలుపెరగకుండా (మిగతా 2లో)

## మూడు రోజులు రాష్ట్రస్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్‌ల ప్రదర్శన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫిలాట్లీ అనేది పోస్టల్ స్టాంపులు మరియు పోస్టల్ చరిత్ర అధ్యయనం. పోస్టల శాఖ ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయి / జాతీయ స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్‌ల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఫిలాటెలిస్ట్‌ల పనిని ప్రోత్సహిస్తుంది.

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ 23.11.2022 నుండి 25.11.2022 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని ఫిలాటెలిస్ట్‌లు/ఫిలాటెలిక్ క్లబ్‌ల సహకారంతో APPEX-2022 పేరుతో మూడు రోజుల రాష్ట్ర స్థాయి ఫిలాటెలిక్ ప్రదర్శనను నిర్వహిస్తోంది. 23.11.2022న విశాఖపట్నం నగరంలోని సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఆంధ్రా యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి ఈ రాష్ట్ర స్థాయి ఫిలాట్లీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.

ఈ రాష్ట్ర స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ (APPEX-2022)లో, పోటీలు ఆంధ్రప్రదేశ్ నివాసితులందరికీ అందుబాటులో ఉంటాయి. దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి పాల్గొనేవారు తమ ఫిలాటెలిక్ సేకరణల ప్రదర్శనలను ప్రదర్శించడానికి "ఆహ్వానకుల తరగతి"లో కూడా పాల్గొనవచ్చు. ఎగ్జిబిషన్‌లో "యూత్ క్లాస్" వర్గం కింద విద్యార్థులు తమ ఫిలాట్లీ ప్రదర్శనలను కూడా ప్రదర్శించారు. ఈ APPEX-2022లో ఫిలాటెలిస్ట్‌లు ప్రదర్శించిన 5700 కంటే ఎక్కువ ప్రదర్శనలు ఉన్నాయి.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ అందాన్ని ప్రశంసించడంతో పాటు, ముఖ్య అతిథి విద్యార్థులు మరియు యువత పుస్తకాలకు మించి ఆలోచించి, జ్ఞానం మరియు జీవితం యొక్క ఆనందాన్ని అన్వేషించేలా (మిగతా 2లో)

## స్వామివారి నిత్యాన్నప్రసాదమునకు 1,01116 చెక్కును విరాళమిచ్చిన శ్రీ దుర్గ కుటుంబ సభ్యులు



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** బుధవారం శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాదమునకు పోతుకుచి శ్రీ దుర్గ కుటుంబ సభ్యులు 1,01116,/- ల రూపాయల డి డి రూపంలో ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి నర్సింహరాజు కి ఆలయ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు సమక్షంలో డి డి అందించారు వీరికి ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనం తదుపరి స్వామి వారి దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము చేయించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా రెండురోజుల పాటు పిఎం గతి శక్తి మల్టీమోడల్ మారిటైమ్ సమ్మిట్ 2022 నిర్వహణ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ 2022 నవంబర్ 22 మరియు 23 తేదీల్లో పిఎం గతి శక్తి మల్టీమోడల్ మారిటైమ్ సమ్మిట్ 2022ని నిర్వహించింది.

సమ్మిట్‌కు కొనసాగింపుగా, 2వ రోజు కార్యక్రమంలో, ప్రముఖ వక్తలు, లెఫ్టినెంట్ సిడిఆర్. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవీంద్రనాథ్ రెడ్డి, పోర్ట్ కనెక్టివిటీ కోసం స్టేట్ మాస్టర్ ప్లాన్‌పై మాట్లాడారు గ్లోబల్ వార్మింగ్ - సస్టైనబుల్ మెరైన్ ఎన్విరాన్‌మెంట్‌కు సవాలు అనే అంశంపై విపిఎ ఎన్విరాన్‌మెంట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. రామకృష్ణారావు ప్రసంగించారు. శ్రీ కిషోర్, జనరల్ మేనేజర్, సిఓఎస్-సిఓఆర్, విశాఖపట్నం, భారతదేశంలో కంటైనర్ల భవిష్యత్తు అవకాశాలపై మాట్లాడారు. అజయ్, BISAGN, BISAGN ద్వారా గతి శక్తి ఎన్ఎంపి పోర్టల్ ప్రదర్శనపై మాట్లాడారు. ఎఎం/ఎన్ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎఎం/ఎన్ఎస్ కోస్టల్ షిప్పింగ్‌ను మెరుగుపరచడంపై మరియు స్టీవ్‌డోర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కృష్ణ కుమార్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ట్రేడ్ ప్రమోషన్‌పై మాట్లాడారు మరియు స్పీకర్లందరూ తమ సబ్జెక్ట్‌పై ముఖ్యమైన అంశాలను ప్రత్యేకంగా చర్చించారు.

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ శ్రీ కె. రామమోహనరావు, ఐఎఎస్, స్పీకర్లకు వారి నైపుణ్య పరిజ్ఞానాన్ని పంచుకున్నందుకు ధన్యవాదాలు మరియు మంత్రిత్వ శాఖ మరియు ప్రధాన మంత్రి కార్యాలయం ద్వారా (మిగతా 2లో)

## నాలుగు ప్రత్యేక ధర్మాసనాలను ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు పనితీరు మరింత సజావుగా, సాఫీగా సాగేందుకు వీలుగా నాలుగు అంశాలపై విచారణ చేపట్టేందుకు నాలుగు ప్రత్యేక ధర్మాసనాలను ఏర్పాటు చేస్తున్నట్టు భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ బుధవారంనాడు తెలిపారు. వచ్చేవారం నుంచి ఈ ప్రత్యేక బెంచ్‌లు విచారణ ప్రారంభిస్తాయని చెప్పారు. క్రిమినల్ అంశాలు, ప్రత్యక్ష-పరోక్ష పన్నుల అంశాలు, భూఆక్రమణలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్‌ను ఈ ప్రత్యేక ధర్మాసనాలు విచారిస్తాయని తెలిపారు.భారత సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా ధనంజయ యశ్వంత్ చంద్రచూడ్ గత వారంలో ప్రమాణస్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ముందు లిస్టింగ్ కేసుల అంశానికి తొలి ప్రాధాన్యం ఇచ్చే విషయంపై తాను దృష్టి సారించనున్నట్టు చెప్పారు. ఇదే సమయంలో అవసరమైతే లిస్టింగ్ షెడ్యూల్ కంటే ముందుగానే కేసులను విచారణ ముందుకు తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. దేశానికి సేవ చేయడమే తన ప్రాధాన్యత అని, అది సాంకేతికత లేదా రిజిస్ట్రీ సంస్కరణలు లేదా న్యాయపరమైన సంస్కరణలు ఏవైనా కావొచ్చు. భారతదేశ పౌరులందరికీ రక్షణగా ఉంటామని చెప్పారు. కాగా, సీజేఐగా 2024 నవంబర్ 10వ తేదీ వరకూ ఆయన పదవిలో ఉంటారు.

## నేవీ డే వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం, నవంబర్ 23 : డిసెంబర్ 4న నేవీ డే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ . మల్లికార్జున అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలిసు కమీషనరు సిహెచ్.శ్రీకాంత్, నావికాదళ అధికారులతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 4న నిర్వహిచే నౌకాదళ దినోత్సవానికి ముఖ్య అతిధులు రానున్నందున ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నేవీ డే జరుగు ఆర్కే బీచ్ , పట్టణంలోని ఇతర ముఖ్య ప్రాంతాలలో సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలని జీవీఎంసీ కమీషనర్ కు సూచించారు. డయాస్ , సీటింగ్ , పార్కింగ్ , బారికేడింగ్ , సౌండ్ ,ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు తదితర ఏర్పాట్లపై చర్చించారు . ముఖ్య అతిధులు రానున్నందున వారికి కాన్వాయ్ , బందోబస్త్, ట్రాఫిక్ కంట్రోల్ , పాసులు మొదలగు అంశాలపై పోలీస్ కమీషనర్ కు పలు సూచనలు చేశారు . ముఖ్యంగా నేవీ డే రోజున అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నందున ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జీవీఎంసీ వారు ప్రజలందరికీ మంచినీటి సదుపాయం , బయో టాయిలెట్స్ కల్పించాలని కలెక్టర్ తెలిపారు . అదేవిదంగా విద్యుత్తు దీపాలు అన్ని సక్రమంగా పనిచేయాలని , నేవీ డే రోజున విద్యుత్ సమస్యలు లేకుండా ముందు జాగ్రత్తలు అన్ని తీసుకోవాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.

నిబంధనల ప్రకారం అంబులేన్స్, వైద్యాధికారులను ఏర్పాటు గావించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.

ఈకార్యక్రమంలో Naval Officials Cmde AS Dadwal, Commanding Officer INS Circars, Captain Saket Khanna Captain NDC, Captain VSC Rao Civil Military Liaison Adviser, Captain Divakhar Exo Kalinga, జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, డిప్యూటీ పోలీస్ కమీషనర్ సుమిత్ సునీల్ గరుడ్, డిఆర్వో శ్రీనివాస మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పోలీస్, ఆర్&బి, ఈపీడీసీఎల్, ఫిషరీస్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 ను పక్కాగా అమలు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 ను ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర సమాచార కమీషనర్ ఉల్చల హరి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం సింహాచలం శ్రీ వరహా నరసింహ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం-2005 అమలు తీరును పర్యవేక్షించేందుకు ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందుగా కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ జాయింట్ కమీషనర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం పోతినమల్లయ్యపాలెం పోలిస్ స్టేషన్ లో రికార్డులను తనిఖీ చేశారు. తదుపరి ఆనందపురం మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని, భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి వాటిని సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం భీమిలి జీవియంసి జోనల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం విఎమ్ఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని, జీవియంసి ప్రధాన కార్యాలయాన్ని, జిల్లా పరిషత్ కార్యాలయాన్ని, మహారాణిపేట మండల రెవెన్యూ అధికారి కార్యాలయంతో పాటు జీవియంసి (మిగతా 2లో)

## అంగన్వాడీ సూపర్ వైజర్ పోస్టుల భర్తీ కి హైకోర్టు లైన్ క్లియర్



**అమరావతి:** రాష్ట్రంలో అంగన్వాడీ సూపర్ వైజర్ పోస్టుల భర్తీ కి హైకోర్టు లైన్ క్లియర్ చేసింది. తాము ఎంపిక అయినప్పటికీ, మెరిట్ లిస్ట్ లో పేర్లు ఉన్నప్పటికీ ప్రక్రియను నిలిపివేశారని మెరిట్ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. మెరిట్ అభ్యర్థుల తరపున న్యాయవాది నర్రా శ్రీనివాస్ కోర్టులో వాదనలు వినిపించారు. విచారణ జరిపిన ధర్మాసనం... గతంలో జరిగిన ఎంపిక ప్రక్రియ ద్వారా ఎంపికైన అభ్యర్థుల జాబితాకు లైన్ క్లియర్ చేసింది. కాగా... అంగన్వాడీ సూపర్ వైజర్ల పోస్టుల ఎంపికలో తమకు అన్యాయం జరిగిందని మరికొంతమంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. అయితే వారి పిటిషన్‌లను కొట్టివేస్తూ పాత ప్రక్రియను కొనసాగించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ప్రజలకు మంచి చేస్తేనే ఆదరిస్తారనే మెసేజ్ వెళ్లాలి : సీఎం

పని చేస్తున్నారు. ఆధునిక సర్వే టెక్నాలజీలపై సర్వే సెటిల్మెంట్ శాఖ నియమించిన 10,185 మంది గ్రామ సర్వేయర్లకు 70కిపైగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. రీ సర్వేలో అందే అభ్యంతరాలు, వినతులను పరిష్కరించేందుకు మొబైల్ మెజిస్ట్రేట్ బృందాలను నియమించి ఎక్కడికక్కడ పరిష్కరిస్తున్నారు.

మండలానికి ఇద్దరు చొప్పున 1,358 మంది మండల మొబైల్ మేజిస్ట్రేట్‌లను నియమించారు. 2,797 మంది వీఆర్‌ఓలు, 7,033 మంది పంచాయతీ కార్యదర్శులు, 3,664 మంది వార్డు ప్లానింగ్ కార్యదర్శులు రీసర్వేలో నిమగ్నమయ్యారు. ఇప్పటివరకు 6,819 గ్రామాల్లో డ్రోన్ల ద్వారా 47,276 చదరపు కిలోమీటర్లను సర్వే చేశారు. 2 వేల గ్రామాల్లో రీసర్వే అన్ని దశలు పూర్తైంది. అందులో 1,835 గ్రామాలకు సంబంధించి 7,29,381 మంది రైతుల భూహక్కు పత్రాలు జారీ అయ్యాయి. హక్కు పత్రాల పంపిణీ ద్వారా రీ సర్వే మహా యజ్ఞ ఫలాలను సీఎం జగన్ రైతులకు అందించనున్నారు.

### మూడు రోజులు రాష్ట్రస్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్‌ల ప్రదర్శన

ప్రేరేపించారు. అభిరుచులలో రారాజు అయిన స్టాంపుల సేకరణ యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు మరియు AP పోస్టల్ సర్కిల్ నిర్వహిస్తున్న ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ యొక్క అందాలను వీక్షించాలని మరియు భాగస్వామ్యం చేయాలని విద్యార్థులను కోరారు. విశాఖపట్నం నగరంలో ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహించినందుకు ఎ.పి. పోస్టల్ సర్కిల్‌కు ధన్యవాదాలు మరియు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు పోస్టల్ స్టాంపును విడుదల చేసే అవకాశాలను పరిశీలించాలని తపాలా శాఖను కోరారు.

డి.ఎస్.వి.ఆర్. మూర్తి, జ్యూరీ చైర్‌పర్సన్ ఏపీపీఈఎక్స్-2022 & పోస్ట్‌మాస్టర్ జనరల్ విజయవాడ & విశాఖపట్నం రీజియన్‌లు ఏపీపీఈఎక్స్-2022 గురించి పరిచయ గమనికను అందించారు. సభను ఉద్దేశించి పోస్ట్‌మాస్టర్ జనరల్ ప్రసంగిస్తూ, 8 సంవత్సరాల తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ నిర్వహించే గొప్ప అవకాశాన్ని తెలియజేసారు మరియు విద్యార్థులు, యువతను కోరారు.

+91 70139 88832: మరియు విశాఖపట్నంలోని పౌరులు ఎగ్జిబిషన్‌ని సందర్శించడానికి వివిధ ఇతివృత్తాలను అధ్యయనం చేయడంలో సహాయపడే వివిధ తపాలా స్టాంపులను ప్రభుత్వం విడుదల చేసింది. భారతదేశం యొక్క.

ఈ కార్యక్రమంలో కె. రాజ కిరణ్ కుమార్, సీనియర్ మేనేజర్ అడ్మిన్, హెచ్‌పిసిఎల్ విశాఖపట్నం, శ్రీ ఆదిత్య కుమార్ నాయక్ డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ (హెడ్ క్వార్టర్స్), విజయవాడ, శ్రీ ఎం జగదీష్ పాయ్, పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్, (కర్నూలు & విశాఖపట్నం రీజియన్‌లు)), ఎంఎస్. వి. రోజ్ మేరీ (డైరెక్టర్ ఆఫ్ అకౌంట్స్-పోస్టల్), విజయవాడ, ఏపీపీఈఎక్స్-2022 యొక్క స్పెషల్ జ్యూరీ సభ్యులు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫిలాటెలిస్ట్‌లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా రెండురోజుల పాటు పిఎం గతి శక్తి మల్టీమోడల్ మారిటైమ్ సమ్మిట్ 2022 నిర్వహణ

వివరించబడిన మార్గదర్శకాలు మరియు లక్ష్యాలను కొనసాగించడంలో విశాఖపట్నం పోర్ట్ కట్టుబడి ఉందని మరియు ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులు మరియు సిబ్బంది తీవ్రంగా కృషి చేశారు.

దుర్గేష్ కుమార్ దూబే, ఐఆర్‌టీఎస్, డిప్యూటీ చైర్మన్, విభాగాల అధిపతులు, VPA సీనియర్ అధికారులు, పాల్గొన్నారు.

ఎస్. శాంతి, ఎఫ్ఏ & సిఓఏ, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ధన్యవాదాలు తెలిపారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 ను పక్కాగా అమలు చేయాలి

జోన్-4 కార్యాలయాల్లో ఆర్టీఐ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం రికార్డులను అదే విధంగా సమాచార హక్కు చట్టం- 2005 బోర్డులను మరియు సిటిజన్ సర్వీస్ చార్టర్ లను పరిశీలించారు.

## లారీ ఢీ కొని వ్యక్తి మృతి



రామభద్రపురం, (విశాఖ సమాచారమ్): జాతీయ రహదారి పై బొబ్బిలి నుంచి విశాఖ ద్విచక్ర వాహనం పై వెళుతున్న వ్యక్తి ని అదే మార్గం లో వస్తున్న లారీ వెనుక నుంచి బలంగా ఢీ కొని కొద్ది దూరం ఈడ్చుకొని పోవడం తో శరీరం నుజ్జయ్యి విశాఖ మధురవాడ కు చెందిన మండల వాసుదేవ్(39) అక్కడి కకక్కడే దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీస్ సిబ్బంది ఘటనా స్థలమైన చొక్కాపు వాని కల్లాల వద్ద కు చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి అతని బ్యాగ్ లో ఉన్న వివరాలు పరిశీలించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేశారు. ట్రాఫిక్ నియంత్రణకు సహకరించి,మృత దేహాన్ని అంబులెన్స్ లో బాడంగి సీ హెచ్ సీ కి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ సిబ్బందిని అదుపులోకి తీసుకొని వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఏఎస్ఐ అప్పారావు తెలిపారు.

## 30 ఏళ్ల క్రితం ఫ్రిజ్‌లో పెట్టిన అండాలతో కవల పిల్లలకు జన్మనిచ్చింది మహిళ



న్యూఢిల్లీ: అమెరికాలోని టెన్నిసి రాష్ట్రంలో 30 ఏళ్ల క్రితం ఫ్రిజ్‌లో పెట్టిన అండాలతో కవల పిల్లలకు జన్మనిచ్చింది ఓ మహిళ. అత్యంత సుదీర్ఘ కాలం ఘనీభవించిన అండాలతో పిల్లలకు జన్మనివ్వడం చరిత్రలో ఓ కొత్త రికార్డుగా మారింది. ఏప్రిల్ 22, 1992 సంవత్సరంలో ద్రవరూప నైట్రోజెన్‌లో మైనస్ 128 సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతల మధ్య ఆ అండాలను స్టోర్ చేశారు. రేచల్ రిడ్జ్‌వే అనే మహిళ ఆ అండాలతో కవల పిల్లలకు జన్మనిచ్చింది. ఒరేగాన్‌కు చెందిన ఆమెకు అప్పటికే నలుగురు పిల్లలు ఉన్నారు. అక్టోబర్ 31వ తేదీన ఆ కవలలు జన్మించారు.దానం చేసిన అండాల ద్వారా ఇప్పటి వరకు 1200 చిన్నారులు పుట్టినట్లు నేషనల్ ఎంబ్రియో డోనేషన్ సెంటర్ పేర్కొన్నది. అయితే అత్యంత సుదీర్ఘం కాలం ఘనీభవించిన అండాలతో పిల్లల్ని కనడం ఇదే తొలిసారి అని ఎన్‌ఈడీసీ పేర్కొన్నది. గతంలో మోలీ గిబ్సన్ అనే మహిళ 2020లో ఘనీభవించిన అండాలతో పిల్లలకు జన్మనిచ్చింది. 27 ఏళ్ల క్రితం నాటి అండాలతో ఆమె శిశువును కన్నది.వివాహం చేసుకున్న జంట నుంచి ఐవీఎఫ్ టెక్నిక్ ద్వారా కవల అండాలను క్రియేట్ చేశారు. 2007 వరకు అమెరికా పశ్చిమ తీరంలోని ఓ ఫెర్టిలిటీ ల్యాబ్‌లో ఉన్న ఆ అండాలను టెన్నిసిలోని నాక్స్‌విల్లేలోని ఎన్‌ఈడీసికి డోనేట్ చేశారు.

## ప్రత్యేక శ్రద్ధతో వంతెన పనులు పూర్తికి చర్యలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నీటి ప్రవాహం కారణంగా నిలిచిన పూర్ణం పాడు, లాబేసు గ్రామాల మధ్య నాగావళి నదిపై నిర్మాణంలో ఉన్న భారీ వంతెన పనులు పూర్తికి ప్రత్యేక దృష్టితో చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. కొమరాడ మండలం పూర్ణంపాడు గ్రామం వద్ద వంతెన స్థితిగతులను పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డా, ఎమ్.వి.ఆర్. కృష్ణాజీతో కలసి బుధవారం పరిశీలించారు. వంతెన పనులు నిలిచిపోవడానికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. 2015 సంవత్సరంలో అంచనా విలువ రూ.7 కోట్లతో అర్.అర్.కన్స్ట్రక్షన్ ఇన్ఫ్రా కంపెనీ పనులను ప్రారంభించారని, వంతెన పనులు పూర్తి అయ్యేందుకు మూడు పిల్లర్లు, స్లాబుల నిర్మాణం చేపట్టవలసి ఉందని కలెక్టర్ కు వివరించారు. వంతెన నిర్మాణం వలన 39 గ్రామ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం నీటి ప్రవాహం తగ్గటంతో జూన్ నెలలోగా వంతెన పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పూర్ణం పాడు గ్రామ ప్రజలు కలెక్టర్ ను కలిసి ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండేలా త్వరితగతిన వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.రాధా కృష్ణ, పంచాయతీరాజ్ జే. ఈ సంతోషి, సచివాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు

## లే-ఆఫ్స్ వేళ ఐటీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

గత కొన్ని రోజుల నుంచి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో లే-ఆఫ్స్ పరంపర కొనసాగుతోంది. టెక్ అండ్ ఈ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ ప్రపంచవ్యాప్తంగా ఉన్నపళంగా 10 వేల మంది ఉద్యోగులను తొలగించిన పరిణామం ఐటీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అమెజాన్ తీసుకున్న ఈ నిర్ణయంపై కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ స్పందించింది. భారత్‌లో లే-ఆఫ్స్‌కు సంబంధించి అమెజాన్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ ఏ.అంజనప్ప ఈ నోటీసులపై స్పందిస్తూ.. అమెజాన్ పబ్లిక్ పాలసీ మేనేజర్ స్మితా శర్మ నవంబర్ 23న బెంగళూరులో జరగనున్న విచారణకు హాజరుకావాలని స్పష్టం చేశారు.

కార్మిక చట్టాలను ఉల్లంఘించి అమెజాన్ సంస్థ ఉద్యోగులను తప్పించిందని అనే ఐటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేయడంతో అమెజాన్‌కు సదరు మంత్రిత్వ శాఖ నోటీసులు జారీ చేసింది. అమెజాన్ ఉద్యోగులను ఆ సంస్థ బలవంతంగా గెంటేసిందని ఫిర్యాదులో పేర్కొంది. ఇదిలా ఉండగా.. అమెజాన్ సంస్థ తొలగించిన ఉద్యోగులకు గడువు నవంబర్ 30తో ముగియనుంది. Industries Disputes Act ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా ఒక ఉద్యోగిని తొలగించే అధికారం సంస్థకు ఉండదని ఆ ఫిర్యాదులో NITES గుర్తుచేసింది. NITES ప్రెసిడెంట్ హర్ప్రీత్ సలౌజా మీడియాతో మాట్లాడుతూ.. అమెజాన్‌లో ఉద్యోగం కోల్పోయిన ఉద్యోగులకు న్యాయం జరిగేలా యూనియన్ తరపున పోరాడతామని తెలిపారు.

'న్యూయార్క్ టైమ్స్' రిపోర్ట్ ప్రకారం గత వారం కార్పొరేట్, టెక్నాలజీ విభాగాల్లో పనిచేస్తున్న 10 వేల మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు అమెజాన్ ప్రకటించింది. జనవరి 17 నుంచి ఈ Job Cuts వర్తిస్తాయి. ఉద్యోగం కోల్పోయిన వారిలో డేటా సైంటిస్టులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, కార్పొరేట్ వర్కర్లు ఉన్నారు. ఇండియాలో కూడా అమెజాన్ లే-ఆఫ్స్ ప్రభావం తీవ్రంగానే ఉంది. అమెజాన్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వందల మంది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. భారత్‌లో ఈ-కామర్స్, అమెజాన్ వెబ్ సర్వీసెస్, ప్రైమ్ వీడియోకు సంబంధించిన డేటా సెంటర్స్ కార్యకలాపాలను అమెజాన్ నిర్వహిస్తోంది. అయితే.. ఫేస్‌బుక్ ఇతర సంస్థల లే-ఆఫ్స్‌తో పోల్చితే అమెజాన్ లే-ఆఫ్స్ ప్రభావం భారత్‌లో అంత ప్రభావం చూపదని ఐటీ వర్గాల సమాచారం.

## వ్యభిచారం చేయిస్తున్న వైసీపీ మహిళా నేత అరెస్టు

విజయవాడ: అమ్మాయిలతో వ్యభిచారం చేయిస్తున్న వైసీపీ మహిళా నేతను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. తూర్పు నియోజకవర్గంలో వైసీపీ నేత గురు నాగసాయి లింకులను పోలీసులు బయటకు తీస్తున్నారు. ఆమె ఫోన్లో అమ్మాయిలు, యువతుల నగ్న వీడియోలు ఉన్నట్టు గుర్తించారు. అమ్మాయిలను యువకుల వద్దకు పంపి వాటిని వీడియోలు తీసి నాగ సాయి బెదిరించేది.

పూర్తి వివరాలు..

విజయవాడ, పడమటకు చెందిన వైసీపీ మహిళా పటమటలో ఓ వస్త్ర దుకాణం నిర్వహిస్తోంది. ఆ షాపుకు వచ్చిన యువతులకు మాయ మాటలు చెప్పి, స్నేహం పెంచుకుంటూ వారిని కిట్టీ పార్టీలకు ఆహ్వానించేది. పార్టీలో శీతలపానీయంలో మత్తుముందు కలిపి మద్యానికి బానిసలుగా చేస్తుంది. ఆ తర్వాత మద్యం త్రాగే చిత్రాలు, వస్త్రాలు మార్చుకునే సమయంలో నగ్న చిత్రాలు రహస్యంగా తీసి బెదిరింపులకు దిగేది. హై ప్రొఫైల్ వ్యక్తులతో పరిచయాలు ఏర్పాటు చేసుకుని వ్యభిచార కూపంలోకి నేడుతుంది. ఇటీవల ఒక యువకుడికి ఓ యువతి ఫోటోలు చూపించి లక్ష రూపాయలకు బేరం కుదుర్చుకుంది. ఆ యువతి విషయంలో జాప్యం జరగటంతో మహిళపై ఒత్తిడి పెరిగింది. దీంతో ఆ యువతి మరో బాధితురాలతో కలిసి విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటాను ఆశ్రయించింది. దీనిపై స్పందించిన సీపీ లోతుగా దర్యాప్తు చేయాలంటూ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదేశించారు.

గతంలో ఈ మహిళపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో అనేకసార్లు ఫిర్యాదు వెళ్లినప్పటికీ అధికారపార్టీకి చెందిన వ్యక్తి కావడంతో ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయితే ఆమె ఆగడాలు మితిమీరిపోవడంతో బాధితురాలు నేరుగా పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో సీపీ సమగ్ర దర్యాప్తు చేయాలంటూ టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఆదేశించారు. పోలీసుల దర్యాప్తులో ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూశాయి.

## నాకు జగన్ మాటే శిరోధార్యం: వసంత కృష్ణ ప్రసాద్

అమరావతి: ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పు విషయంలో తన తండ్రి వసంత నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఖండించారు. బుధవారం ఆయన ఇక్కక మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని, ఆయన వ్యక్తిగత అభిప్రాయంతో తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. తండ్రి నోటికి తాళం వేయలేనని, తన తండ్రిగా ఎప్పుడు గౌరవిస్తానన్నారు. అయితే ఆయన వ్యాఖ్యలను తాను పట్టించుకోనని, సీఎం జగన్ మాటే తనకు శిరోధార్యమని స్పష్టం చేశారు.

నియోజకవర్గంలో కొంత ఇబ్బంది ఉన్న మాట వాస్తవమేనని, కొందరు కావాలనే సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఒక వర్గం పని కట్టుకొని వర్గ విభేదాలు సృష్టిస్తున్నారన్నారు. ఆరోగ్యం బాగాలేకపోవడం వల్లే మూడు వారాలు నియోజకవర్గానికి దూరంగా ఉన్నట్లు చెప్పారు. తన నియోజకవర్గంలో గౌడ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఇచ్చానన్నారు. తన జీవితం అంతా వైసీపీతోనేనని, ఎమ్మెల్యే టికెట్ ఇస్తే పోటీ చేస్తానని, ఇతరులకు ఇస్తే సహకరిస్తానన్నారు. త్వరలోనే పార్టీ అధిష్టానాన్ని కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను వివరిస్తానన్నారు. సీఎం బిజీగా ఉండటంతో ఇప్పటి వరకు ఆయనను కలవలేదని పేర్కొన్నారు.

### పంచాంగం

గురువారం 24-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. పాడ్యమి రా. 01.36 |
| నక్షత్రం | : అనూరాధ రా. 07.34 |
| వర్జ్యం | : రా. 12.38 ల 02.05 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## మాధుర్యాన్ని పంచిన గళాలు




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వర మాధుర్యం ఎం రూపవాణి, ఎం వి ఆర్ నాగేశ్వరరావు సంయుక్త నిర్వహణలో బుధవారం సాయంత్రం పౌర గ్రంథాలలో నిర్వహించిన భక్తి సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. కార్యక్రమాన్ని రిటైర్డ్ ఎడిసిపి మహమ్మద్ ఖాన్, ఆంధ్ర యూనివర్సిటీ గెస్ట్ ఫ్యాకల్టీ ఉషా చీరాల, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్టుల డైరెక్టర్ సన్ మూర్తి, రిటైర్ డిఎఫ్ఓ మూర్తి తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. గాయకులు మూర్తి, రామకృష్ణ, సాంబశివరావు, ఆంజనేయులు, నరసింహమూర్తి, గీత, రాజేశ్వరి, శైలజ , కళ్యాణి తదితరులు వివిధ భక్తి గీతాలు ఆలపించి అలరించారు.

## సింగపూర్లో శతాబ్దిగాయకుడు ఘంటసాల శతజయంతి ఉత్సవాలు

అమర గాయకులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి ఉత్సవాలు డిసెంబర్ 4న శ్రీ సాంస్కృతిక కళాసారథి - సింగపూర్, వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, వంశీ ఇంటర్నేషనల్- ఇండియా, ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్, శుభోదయం గ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో సింగపూర్‌లో ఘనంగా నిర్వహించనున్నారు.

"గత సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన ప్రారంభించి, 366 రోజుల పాటు నిర్విరామంగా అంతర్జాల మాధ్యమంలో నిర్వహిస్తూవస్తున్న 'ఘంటసాల స్వరరాగ మహాయాగం' కార్యక్రమం యొక్క సమాపణోత్సవం, సింగపూర్‌లో ఘంటసాల శతజయంతి రోజున నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో భారతదేశం నుంచి వంశీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రామరాజు, శుభోదయం గ్రూప్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ కలపటపు, ప్రముఖ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్, చంద్రతేజ, సురేఖ మూర్తి వంటి ప్రముఖ నేపద్య గాయనీ గాయకులు, హాంకాంగ్ నుంచి జయ పీసపాటి, వాద్య కళాకారులు, తదితర అతిథులు హాజరు కానున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు" అని శ్రీ సాంస్కృతిక కళాసారథి అధ్యక్షులు రత్నకుమార్ కవుటూరు ఓ ప్రకటనలో తెలిపారు.

భారతదేశం నుండి వస్తున్న ప్రముఖ గాయని గాయకులచే ప్రత్యేక సంగీత విభావరితో పాటు శుభోదయం ఆధ్వర్యంలో 'ఘంటసాల ది గ్రేట్' బయోపిక్ ట్రైలర్ ఆవిష్కరణ, వంగూరి ఫౌండేషన్ వారి 'మన ఘంటసాల' పుస్తకావిష్కరణ కార్యక్రమాలు అదనపు ఆకర్షణలుగా నిలవబోతున్నాయని చెప్పారు. రాధిక మంగిపూడి ఈ కార్యక్రమానికి ప్రధాన సమన్వయకర్తగా వ్యవహరిస్తుండగా, సింగపూర్ గాయనీ గాయకులు అలనాటి పాటలను పాడి ఘంటసాలకు నివాళులర్పించనున్నారు. సింగపూర్లో Punggolలోని GIIS ప్రాంగణంలో సుమారు 5 గంటలపాటు జరగనున్న ఈ కార్యక్రమానికి సింగపూర్‌లోని తెలుగు ప్రజలు అందరూ హాజరు కావాలని నిర్వాహక బృందం సభ్యులు పిలుపునిచ్చారు.



## జగన్ భూ రక్షకుడు కాదు.. భక్షకుడు..: మాజీ మంత్రి బండారు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూ రక్షకుడు కాదని.. భక్షకుడని టీడీపీ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ విమర్శించారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఈ సర్వే పూర్తిగా ప్రజలను మోసం చేయడం కోసమేనని, జగనన్న శాశ్వత భూ హక్కు అంటున్నారని, ప్రజల హక్కు అనడం లేదని విమర్శించారు. ఎలాంటి అవగాహన లేకుండా ప్రజల భూములపై ప్రభుత్వం పెత్తనం ఏంటని ప్రశ్నించారు. 'మీ భూమి మా కర్మ' అన్నట్లు తయారైందన్నారు. అసలు ఈ భూములపై జగన్ చిత్రపటం ఏంటని ప్రశ్నించారు. దీనిపై కోర్టును ఆశ్రయిస్తామన్నారు. భూముల మీద వచ్చిన సమస్యలే ఇంతవరకు పరిష్కరించలేదని.. ముందు చిత్రపటాలు తొలగించాలని బండారు సత్యనారాయణ డిమాండ్ చేశారు.

విశాఖ సమాచారమ్

గురువారం 24-11-2022

## సంచలన తీర్పు

దేవాలయాల భూములు కేవలం హిందువులకు మాత్రమే చెందుతాయి, వాటి మీద ఆదాయం దేవాలయాల అభివృద్ధి హిందువుల కోసమే వాడాలి.. ప్రభుత్వాలు దొంగల మాదిరిగా దోచుకొని ఇతర కార్యక్రమాలు ఇతర మతాలకు ఇవ్వకూడదు..అలాగే 1985లో తమిళనాడులో 5 లక్షల ఎకరాలు దేవాలయాల భూములను ఉండేవి.. ప్రస్తుతం 4 లక్షల 50 వేలు మాత్రమే లెక్క చూపిస్తున్నారు.. మరి 50 వేల ఎకరాలు ఏమయ్యాయి లెక్క తీయండి, ఆక్రమంలో ఉంటె తొక్క తీయండి కేసులు పెట్టండి ,మళ్లీ 50 వేల ఎకరాలను దేవాలయాలకు అప్ప చెప్పండి... ఆలయాల భూములు దేవుడి పేరు మీదనే ఉండాలి, దేవాలయ అధికారులు ఆధీనంలో దేవాలయం ఆధీనంలో మాత్రమే ఉండాలి. ప్రభుత్వాలు పనికిరాని చెత్త పెత్తనం చేయకూడదు. హిందువుల కోసం, హిందూ ఆలయాలు అభివృద్ధి హిందూ కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలి అని స్పష్టమైన తీర్పు ఇచ్చింది.. SAVE టెంపుల్స్ అని ఒక గొప్ప ఉద్యమం తమిళనాడులో జరుగుతుంది.. భారతదేశ చరిత్ర మొత్తం మలుపుతిప్పే విధంగా మద్రాస్ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

దేవాలయాల భూముల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలి, ప్రత్యేక కోర్టులు, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయండి, కేవలం హిందూ దేవాలయాల ఆదాయంతో మాత్రమే ప్రభుత్వాలు నడుస్తున్నాయి, దొంగల మాదిరిగా దోచుకొని మరి ఇతర మతాల కోసం క్రైస్తవులు, ISLAMIC కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారు, ప్రభుత్వాల రోజు వారి పరిపాలన కోసం మీ యొక్క భోగాల కోసం హిందువుల దేవాలయాల ఆదాయాన్ని ఎందుకు వాడుతున్నారు. దాతలు హిందూ దేవాలయాలకు హిందూ దేవుడికి భూములు ఇచ్చారు.. దాతలు మీ భోగాల కోసం ఇవ్వలేదు హిందూ ధర్మం కోసం ఇచ్చారు..హిందూ దేవాలయాల ఆదాయాన్ని హిందువుల కోసం మాత్రమే ఉపయోగించాలి. దేవాలయాలలో ఉన్న అన్ని ఖాళీలు, పోస్టులు భర్తీ చేయండి హిందువులకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వండి అన్యమతస్తులకు కాదు.. సెక్యూలరిజం బొంగు భోషాణం దొంగ ముచ్చట్లు అన్ని మీరు చూసుకోండి కానీ అది హిందూ దేవాలయాలు వాటిని హిందువుల కోసం మాత్రమే ఉపయోగించాలి..దేశంలో చర్చిలు, మసీదులు ప్రభుత్వ ఆధీనంలో లేవు అందులో ఎంత ఆదాయం వస్తుందో ఎవరికీ తెలియదు కానీ హిందూ దేవాలయాలను మాత్రం దొంగల మాదిరిగా దోచుకుంటున్నారు అని ఘాటుగా వ్యాఖ్యానించింది.

దేవాలయాల భూములు దేవుళ్ళ యొక్క సంక్షేమం కోసం కృషి ఇచ్చింది ఎస్సార్ మహదేవన్ అనే జడ్జిగారు.. కొన్ని రోజుల క్రితమే మతం మారితే రిజర్వేషన్ చెల్లదు అని చారిత్రాత్మక తీర్పు కూడా ఇవ్వడం జరిగింది.. హిందూ ధర్మం ప్రకారం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు తీసుకొని క్రైస్తవం ఇతర మతాలలో ఉద్యోగాలు తొలగించండి, జీతాన్ని రికవరీ చేయండి కేసులు పెట్టండి అని జడ్జి గారు తీర్పు ఇచ్చారు ఇప్పుడు అదే జడ్జిగారు మళ్లీ హిందూ దేవాలయాల భూముల పరిరక్షణ కోసం గొప్ప చారిత్రాత్మకమైన తీర్పు ఇవ్వడం జరిగింది.

ధర్మరక్షణకు ప్రతి హిందువు కృషి చేయండి భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్, వందేమాతరం.

# ఎన్టిపిసి వద్ద కార్మికులు ఆందోళన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** సింహాద్రి ఎన్టీపీసీ వద్ద బుధవారం పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళన చేపట్టారు. కాంట్రాక్ట్ కార్మికుడు విశాఖపట్నం ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న యాజమాన్యం పట్టించుకోకపోవడం విచారకరం దీనికి సిఐటియు మద్దతు ప్రకటించి సిఐటియు ఎన్టిపిసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ ఆందోళన ఉద్దేశించి మాట్లాడుతూ గత ఐదు రోజులుగా ప్రమాదంలో గాయపడ్డ కార్మికుడు చికిత్స పొందుతున్న యాజమాన్యం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు చికిత్స పొందుతున్న కాలమంతా వేతనం చెల్లించాలని పని ఒత్తిడి లేకుండా స్కిల్ వర్కర్ గా మార్పు చేయాలని నష్టపరిహారం చెల్లించాలని మెరుగైన వైద్యం అందివ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. అనంతరం హెచ్ఆర్ డిపార్ట్మెంట్ తో చర్చలు నిర్వహించి బాధిత కుటుంబానికి వేతనంతో కూడిన సెలవులు ఇవ్వడానికి పని ఒత్తిడి లేకుండా జనరల్ షిఫ్ట్ డ్యూటీ ఇవ్వడానికి, మెరుగైన వైద్యం అందించడానికి యాజమాన్యం అంగీకారం తెలిపారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి నష్టపరిహారం, సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పైల పోతి నాయుడు, లీడర్ రమణ, ఎం సత్యనారాయణ, వెంకటాపురం గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ, బాధితుల కుటుంబీకుడా గ్రామమైన మునగపాక మండలం వెంకటాపురం గ్రామస్తులు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ 80 వ వార్డు లో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ ఆధ్వర్యంలో 19 వ సచివాలయం పరిధిలో ఉన్న అరుంధతినగర్, పల్లపువీధి.సతకంపట్టు.వెంకన్నకొట్టు వీధుల లో పర్యటించి దోమల నిర్మూలన, మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడకుండా తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ముఖ్యఅతిధి గా పాల్గొన్న జోనల్ కమీషనర్ కనకమహలక్ష్మి మాట్లాడుతూ మన ఇంటి వసారా లో ఉన్న పాత్రల లో,మొక్కల కుండీలలో.త్రాగి పడేసిన కొబ్బరిబొండాలలో నిల్వ నీరు ఉండకూడదనీ,అలా ఉంచడం మూలంగా దోమలు పెరిగి మలేరియా,డెంగ్యూ వ్యాధులు సోకే ప్రమాదముందని అన్నారు. 80 వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ మాట్లాడుతూ మన ఇంటి పరిసరాల శుభ్రత మన చేతుల్లో ఉందని,అవి శుభ్రముగా ఉంచుకోవడం మూలంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకోగలమని తెలిపారు. వార్డు ఇన్చార్జి కొణతాల భాస్కర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొణతాల మురళీకృష్ణ లు మాట్లాడుతూ ప్రతి ఇంటికి జీవీఎంసీ ఇచ్చిన డ స్ట్ బిన్నులలోపొడిచెత్త , తడి చెత్తలను వేరుచేసి వేయాలన్నారు. డస్ట్ బిన్ లను తప్పనిసరిగా వినియోగించాలని, జగనన్న ఇచ్చిన అన్ని పథకాలు లబ్ది వలన ప్రతి కుటుంబం ఏ సమస్యలు లేకుండా బ్రతుకుతున్నారన్నారు.మాజీ మంత్రి దాడివీరభద్రరావు,రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్,పార్లమెంటు సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి, యువనేతలు దాడి రత్నాకర్,దాడి జయవీర్ల కృషి తోనే ఇన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందించగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ వేణుగోపాల్ , ఏఈ సుమిత్ర, వాటర్ వర్క్స్ ఎఈ కేదార్ నాద్, ఏ ఎం ఓ హెచ్ అధికారిణి రజిని, వైకాపా ప్రతినిధులు పెంటకోట సన్యాశినాయ్డు,కాండ్రేగుల రాము,పెట్ల నాగేశ్వర్రావు,గౌరీ,19 వ సచివాలయం అధికారులు,వలంటీర్లు పాల్గొన్నారు.

# మార్గశిర మాస ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మార్గశిర మాస ఉత్సవాల సందర్భంగా తేది 24-11-2022 నుండి 23-12-2022 వరకు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు నిర్వహించబడు ప్రత్యేక ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా పగడ్బంది ఏర్పాట్లు గావించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ అన్నారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు వివిధ శాఖల అధికారులతో కో- ఆర్డినేషన్ కమిటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మసోత్సవాల ఏర్పాట్లు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన ట్రాఫిక్ మళ్లింపు, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ఆర్.టి.సి.బస్సుల మళ్లింపు, భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూలైన్ లు ఏర్పాటు తదితర విషయాలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా దేవస్థాన పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ చేయడం, క్లీనింగ్, డస్ట్ బిన్ ల ఏర్పాటు, భక్తులకు ఇబ్బంది లేకుండా మంచినీటి సరఫరా తదితర విషయాలపై జి.వి.ఎం.సి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దేవస్థాన పరిసర ప్రాంతాలలో విధ్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సుమారు 100 బస్సులు పోస్టాఫీసు వరకు నడుపుతున్నామని ఆర్.టి.సి. అధికారులు జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. అదే విధంగా మార్గశిర మాస ఉత్సవాలకు సంబంధించి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామని అన్నారు. భక్తులకు అన్నధాన ఏర్పాట్లు, ఉత్సవాల విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల ఉద్యోగులకు భోజన ఏర్పాట్లు, భక్తుల ఉచిత క్యూలైన్ల ఏర్పాటు, రూ.100/-, రూ 200/- మరియు రూ.500/- టికెట్ల దర్శన క్యూలైన్ల ఏర్పాట్లు గురించి దేవస్థాన అధికారులు జాయింట్ కలెక్టర్ కు వివరించారు. .

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ భక్తులకు ఏర్పాటు చేసిన క్యూలైన్లను, దర్శన అనంతరం బైటకు వెళ్లే మార్గం, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు, టికెట్ల విక్రయ కౌంటర్లు, ఉచిత అన్నదాన ప్రదేశం, శానిటేషన్, మరుగుదొడ్ల ఏర్పాట్లను స్వయం గా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థాన చైర్మన్ కొల్లు సింహాచలం, కార్యనిర్వాహణాధికారి శ్రీమతి కె.శిరీష, జి.వి.ఎం .సి జోనల్ కమిషనర్ చక్రవర్తి,జిల్లా వైద్యాధికారిణి కె. విజయ లక్ష్మి, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిఎల్ఓల వ్యవస్థ బలోపేతం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పష్టమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి ఓటర్ల నమోదు వ్యవస్థను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని ఎన్నికల జాబితా పరిశీలకులు పోలా భాస్కర్ చెప్పారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పరిశీలన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పోలింగ్ కేంద్రమే నాంది అని తెలిపారు. ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియ జరిగే సమయంలోనే రాజకీయ పార్టీలు ఏజెంట్లను నియమించాలన్నారు. దాని మూలంగా కొత్త ఓట్ల నమోదు వేగవంతం కావడమే కాకుండా తప్పులు దొర్లకుండా ఉంటాయన్నారు. తలెత్తే లోపాలను గూర్చి అధికారులకు తెలియజేస్తారని చెప్పారు. స్పెషల్ సమ్మరీ లో సలహాలు సూచనలు ఇచ్చేవాళ్ళు వేగంగాపని జరిగేటందుకు తోడ్పడాలన్నారు. జనాభా, ఓటర్ల నిష్పత్తి, స్త్రీ పురుష ఓటర్ల నిష్పత్తి, తొలగింపులు చేర్పుల పట్ల సూక్ష్మ స్థాయిలో దృష్టి సారించాలన్నారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు, ప్రత్యేక సవరణ కు చేపట్టిన ప్రక్రియను, ప్రచారాన్ని గురించి వివరించారు. జిల్లాలో గల పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు, వాటిలో గల ఓటర్ల సంఖ్య మండలాలను నిష్పత్తుల తేడాలను గూర్చి తెలియజేశారు. డిసెంబర్ 26 నాటికి ముసాయిదా జాబితా తయారు చేస్తారని జనవరి 3వ తేదీ వరకు అభ్యంతరాలను పరిశీలించి 5వ తేదీ నాటికి తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 23 వ తేదీన ప్రకటిస్తారని తరువాత డిసెంబరు 9 వ తేదీ వరకు అర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చని కలెక్టరు తెలిపార్ను. కాబట్టి అర్హులైన ఓటర్లందరూ వెంటనే నమోదు చేయించుకోవాలని చెప్పారు. అంతకుముందు జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో ఓటర్ల నమోదు కార్యక్రమాలను వివరాలను తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బుద్ధ నాగ జగదీశ్వరరావు చదరం నాగేశ్వరరావు ఎస్ శ్రీనివాస్ ఆర్ శంకర్రావు, రామచంద్రరావు, ఏ రాజు అసిస్టెంట్ కలెక్టర్ ధరిత్రి రెడ్డి, ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం ప్రత్యేక ఉప కలెక్టర్లు అనిత, ప్రమీల గాంధీ, మాడుగుల చోడవరం అనకాపల్లి ఎలమంచిలి పాకరావుపేట నర్సీపట్నం నియోజకవర్గాల ఏఆర్ఓ లైన తాసిల్దార్లు రత్నం తిరుమల బాబు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా కార్పోరేటర్ శ్రీనివాస్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79వ వార్డు లంకల పాలెం పరవాడ రోడ్ గుంతల మయం కావడంతో ద్విచక్ర వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సమస్యలను స్థానికులు బుధవారం కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ దృష్టికి తీసుకుని వెళ్ళగా రోడ్లను కార్పొరేటర్ పరిశీలించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ మరిడిమాంబ వర్తక సంఘ, శ్రీ మరిడిమాంబ పాసింజర్ ఆటో యూనియన్ సభ్యులు గ్రామ పెద్దలు స్థానికులు, పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి లోకేశ్వరి మహాకాళి అమృత మహేశ్వర్ స్వామిని దర్శించుకున్న రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కార్తీక మాసం సందర్భంగా శ్రీ సిద్ధి లోకేశ్వరి మహాకాళి అమృత మహేశ్వర స్వామివారి (సాధువుల గుడి) ఆలయం వద్ద పాలిమేర సత్య నారాయణ బుద్ధ భూలోక నాయుడు ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించినభారీ అన్నసామారాధన కార్యక్రమాన్ని వైకాపా అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకుడు దాడి రత్నాకర్ ప్రారంభించార్ను. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 81 కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య, 80 అవార్డు కార్పొరేటర్ కొణతల నీలిమ భాస్కర్, శిలపరశెట్టి బాబి, యల్లపు చంద్రమోహన్, కాండ్రేగుల శ్రీరామ్, దాడి ఈశ్వర రావు, కాండ్రేగుల కృష్ణ అప్పారావు, బిశెట్టి కృష్ణప్పారావు, విల్లూరి ప్రసాద్, విల్లూరి రాము, మద్దాల భీమేష్, కొణతాల పరదేశి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా చండీ హెూమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని లోకకళ్యాణార్థం ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు, కుటుంబ సమేతంగా గాజువాక నియోజకవర్గం వడ్లపూడి గ్రామంలో ముత్యాలగార్మెంట్స్ కంపెనీ లో కార్తీక మాసం బహుళ అమావాస్య పురస్కరించుకొని లక్ష్మీనారాయణ, శివపార్వతుల కు ప్రీతిపాత్రమైన రోజు అయిన బుధవారం ప్రత్యేక పూజలు ముత్యాల వెంకటేశ్వరరావు నిర్వహించారు. ప్రముఖ చతుర్వేద వేద పండితుల సారధ్యంలో విఘ్నేశ్వర పూజతో మొదలుపెట్టి చండీ హెూమం , మహా ఉపన్యాస పూర్వక రుద్రాభిషేకం నవగ్రహ నక్షత్ర చండీ హెూమం, చతుర్విధ పారాయణం, నవగ్రహాల మండపారాధన,జపాలు హెూమాలు, వేదమంత్రాలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో ముత్యాల వెంకటేశ్వరరావు సతీమణి సూర్య కుమారి, తనయులు రాజేష్ బాబు సతీష్ బాబు ,ఎం వి ఆర్ యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగాభగవాన్ సత్యసాయి బాబా జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి 82 వ వార్డ్ ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ భగవాన్ సత్య సాయి బాబా మందిరంలో బుధవారం ఆయన 97వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అనకాపల్లి సమితి ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో అతిథులుగా 82వ వార్డ్ కార్పొరేటర్ మందపాటి సునీత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు పాల్గొన్నారు. భగవాన్ సత్యసాయి బాబా మూర్తులను దర్శనం చేసుకుని, పూజలు చేశారు. సమితి ప్రతినిధులు కే రామ్మూర్తి, గుంపెన రమేష్ గుప్తా, కోట్ని చిన్న, సత్యారావు, ప్రకాష్ తదితరులు వీరికి స్వామి వారి శేష వస్త్రాలు, జీవిత చరిత్ర పుస్తకం, ప్రసాదాలను అందజేసారు. మందిరంలో పలు ఆధ్యాత్మిక, సేవ, సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బాబా వారి సామూహిక వ్రతాలు నిర్వహించారు.. అలాగే గవరపాలెం పరమేశ్వరి పార్క్ జంక్షన్ వద్ద ఉన్న భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మందిరంలో బాబా 97వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా ఆలయ కమిటీ నిర్వహించింది. వేకువజాము నుండి బాబా భక్తుల తాకిడితో ఆలయం కళకళలాడింది. మందిరంలో విఘ్నేశ్వర పూజ తో పాటు బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయం కి నిర్వహించింది.

# ప్రజాస్వామ్యం వర్థిల్లాలంటే స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరగాలి

## శేషన్..మళ్లీ రావాలంటున్న ప్రజాస్వామిక వాదులు



**న్యూఢిల్లీ:** ప్రజాస్వామ్యం వర్థిల్లాలంటే స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరగడం తప్పనిసరి. ఎన్నికలను సజావుగా నిర్వహించే ఎన్నికల సంఘం అంతకన్నా ముఖ్యం. వీటికిగల ప్రాధాన్యం ఇప్పుడిప్పుడే అందరికీ తెలిసొస్తోంది. చివరికి సుప్రీంకోర్టు కూడా ఎవరికీ లొంగని ధీరుడు ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా రావాలని ఆకాక్షిస్తోంది. ఇటీవల కొన్ని అధికార పార్టీలు ప్రవర్తిస్తున్న తీరు ప్రజాస్వామికవాదులను తీవ్రంగా కలవరపరుస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవీ కాలాన్నే తగ్గించేసి, చట్టం చేసే దుస్సాహసానికి ఓ రాష్ట్ర ప్రభుత్వం ఒడిగట్టింది. తెలంగాణాలోని మునుగోడు శాసన సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలు ఏ విధంగా ప్రజలను ఆకట్టుకున్నాయో సామాజిక మాధ్యమాల్లో స్పష్టంగా కనిపించింది. ఇలాంటి పరిస్థితుల్లో తప్పు ఎవరిదనే ప్రశ్న కూడా ఉదయిస్తోంది. ఈ నేపథ్యంలో టీఎన్ శేషన్ ఈ వ్యవస్థను చక్కదిద్దేందుకు ఎలా పని చేశారు? ఆయనకు ముకుతాడు వేసేందుకు జరిగిన ప్రయత్నాలేమిటి? అనే విషయాలను పరిశీలిస్తే...

ఇబ్బందుల్లో ఉన్నపుడే ఆపద మొక్కులవాడి కోసం ఆరాటపడతాం. ప్రస్తుతం దేశాన్ని పటిష్టంగా నిలపడంలో కీలక పాత్ర పోషించే ఎన్నికల కమిషన్ విషయంలోనే అనేక ఆరోపణలు వస్తున్నాయి. ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో పని చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అదేవిధంగా రాష్ట్రాల్లో ఎన్నికల కమిషన్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పెద్దల చెప్పు చేతల్లో ఉంటున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. అందుకే ఎన్నికల కమిషనర్ల నియామక విధానంలో సంస్కరణలు తేవాలని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ జరుపుతోంది. జస్టిస్ కేఎం జోసఫ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ అజయ్ రస్తోగీ, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషీకేశ్ రాయ్, జస్టిస్ సీటీ రవి కుమార్ ఉన్నారు.

ఈ ధర్మాసనం మంగళవారం (2022 నవంబరు 22)న చేసిన వ్యాఖ్యలు ఈ దేశ సౌభాగ్యం, ప్రజా సంక్షేమాలను కోరుకునేవారిని ఆలోచింపజేస్తున్నాయి. అంతేకాకుండా ఈ వ్యాఖ్యలు అటువంటివారి ఆలోచనలకు అనుగుణంగానే ఉన్నాయి. ఆ వ్యాఖ్యలు ఏమిటంటే...

"దివంగత టీఎన్ శేషన్ వంటి సచ్ఛీలత, సత్ప్రవర్తన, కర్తవ్యదీక్ష, నడవడిక కల వ్యక్తి ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా రావలసిన అవసరం దేశానికి ఉంది. తనను లొంగదీసే అవకాశం ఎవరికీ ఇవ్వని వ్యక్తి సీఈసీగా దేశానికి అవసరం. మన రాజ్యాంగం అపరిమితమైన అధికారాలను సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్ల 'బలహీనమైన భుజస్కంధాల'పై పెట్టింది. 'తటస్థత' కోసం నియామక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ని భాగస్వామిని చేయాలనే ఆలోచన చేసింది" అని సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం చెప్పింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కూడా మండిపడింది. ఎన్నికల కమిషనర్ల స్వతంత్రత గురించి కేవలం నోటి మాటలకే కేంద్రం పరిమితమవుతోందని దుయ్యబట్టింది. సీఈసీలో అత్యుత్తములు ఎంపికయ్యే విధంగా చూడటం కోసమే తాము ప్రయత్నిస్తున్నామని తెలిపింది. సీఈసీలు అనేకమంది ఉన్నప్పటికీ, టీఎన్ శేషన్ వంటివారు యుగానికొక్కడు అన్నట్లుగా వస్తారని పేర్కొంది. సీఈసీ పదవికి అత్యుత్తముడిని గుర్తించాలని తెలిపింది.

సుప్రీంకోర్టు చెప్పినట్లుగానే టీఎన్ శేషన్ పని తీరు ప్రజాస్వామికవాదులను, సాధారణ ప్రజానీకాన్ని ఆకట్టుకుంది. 'నాకు పదేళ్ళు అవకాశం ఇవ్వండి, నా భారత దేశం చాలా గొప్పది' అనే విధంగా తీర్చిదిద్దుతానని ఘంటాపథంగా చెప్పిన తిరునెళ్ళై నారాయణ అయ్యర్ శేషన్.శేషన్ ఏ పదవిని చేపట్టినా కర్తవ్యదీక్షతో పని చేసి, సంస్కరణలు అమలు చేసి, వ్యవస్థను బలోపేతం చేశారు. 1990 డిసెంబరు 12న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమితులైన తర్వాత ఆయన అప్పటి వరకు ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను చక్కదిద్ది, ఎన్నికల నిర్వహణ వ్యవస్థను గాడిలో పెట్టడంతో గొప్ప ప్రజాదరణ పొందారు. 1996 డిసెంబరు 11న తన పదవీ కాలం పూర్తయ్యే వరకు ఆయన దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు అమలు చేశారు. 'ఎంతటివారినైనా వదిలిపెట్టేది లేదు' అని చాలా మంది రాజకీయ నాయకులు చెప్తూ ఉంటారు కానీ శేషన్ మాత్రం దానిని ఆచరించి చూపించారు.

**ఎన్నికల నిర్వహణకు అస్త్రాలు**

రాజ్యాంగబద్ధంగా ఎన్నికలను నిర్వహించేందుకు శేషన్ అనేక చర్యలు తీసుకున్నారు. వీటిలో కొన్ని ఏమిటంటే, అర్హులైన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులను జారీ చేయడం, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుపై పరిమితి విధించడం, ప్రగతిశీలమైన, స్వతంత్ర ఎన్నికల కమిషన్ యంత్రాంగం, ఎన్నికల నిర్వహణకు ఇతర రాష్ట్రాల అధికారులను నియమించడం, ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా డబ్బులు, మద్యం పంపిణీలను అడ్డుకోవడంటీ ప్రచారం కోసం అధికార యంత్రాంగాల వినియోగాన్ని నియంత్రించడం, కుల, మతాల ఆధారంగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలను అడ్డుకోవడం, ప్రార్థనా స్థలాలు, దేవాలయాల్లో ఎన్నికల ప్రచారంపై నిషేధంటీ ప్రచారం కోసం వాడే లౌడ్‌స్పీకర్లకు ముందస్తు అనుమతి, రాత్రి 10 గంటలకే ఎన్నికల ప్రచారాన్ని ముగించాలి, పోలింగ్ సమయంలో పోలింగ్ బూత్ పరిసరాల్లో పార్టీల గుర్తులు, జెండాలు, బొమ్మలు కనిపించకుండా మూసివేయాలి, వంటి అనేక కట్టుదిట్టమైన నిబంధనలను విధించి, అమలు చేశారు.

**దిగ్గజాలతో పోరాటం**

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయడం కోసం ఆయన రాజకీయ పార్టీలతో యుద్ధానికి సైతం వెనుకాడలేదు. మధ్యప్రదేశ్‌లో ఓ నియోజకవర్గంలో అప్పటి గవర్నర్ తన కుమారుని గెలుపు కోసం ప్రచారం చేశారు. దీంతో ఆ నియోజకవర్గంలో ఎన్నికలను శేషన్ వాయిదా వేశారు. చివరికి ఆ గవర్నర్ తన పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఉత్తర ప్రదేశ్‌లో ప్రచార గడువు ముగిసిన కొద్ది క్షణాలకు ఓ మంత్రి వేదిక నుంచి దిగిపోవలసి వచ్చింది.

**స్వేచ్ఛాయుత పోలింగ్**

స్థానిక అధికారులు, పోలీసులు కట్టుదిట్టంగా పని చేసేలా శేషన్ చేయగలిగారు. దీంతో దళితులు వంటి అణగారిన వర్గాలు స్వేచ్ఛగా ఓటు వేయగలిగాయి. బూత్ క్యాప్చరింగ్ సంఘటనలు బాగా తగ్గాయి. 1991లో లోక్‌సభ, కొన్ని రాష్ట్రాల శాసన సభల ఎన్నికలు హిందూ-ముస్లిం ఘర్షణలు, కులాల సంఘర్షణల నడుమ జరిగాయి. అయినప్పటికీ ఈ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడంలో శేషన్ విజయం సాధించారు. మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్యకు గురైన తర్వాత మిగిలిన దశల్లో జరగవలసిన ఎన్నికలను వాయిదా వేసి గొప్ప సంచలనం సృష్టించారు. ఆ తర్వాత ఆ స్థానాలకు కూడా విజయవంతంగా ఎన్నికలు నిర్వహించారు. షెడ్యూలు ప్రకారం పంజాబ్ శాసన సభ ఎన్నికల పోలింగ్ ప్రారంభమవడానికి కొద్ది గంటల ముందు రద్దు చేశారు.

**శేషన్‌కు పీవీ ముకుతాడు**

చంద్రశేఖర్ ప్రధాన మంత్రిగా పని చేసిన కాలంలో శేషన్ సీఈసీగా నియమితులయ్యారు. అయితే ఆయన సంస్కరణల వేగానికి అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు ముకుతాడు వేశారు. మొదట్లో వీరిద్దరి మధ్య సత్సంబంధాలు ఉండేవనే భావన ఉండేది. అయితే శేషన్ కొరకరాని కొయ్యగా మారడంతో 1993లో రాష్ట్రపతి చేత ఇద్దరు అదనపు ఎన్నికల కమిషనర్లను పీవీ నియమింపజేశారు. ఈ నియామకాలను శేషన్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై 1995లో అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్తూ, అదనపు ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని సమర్థించింది. ఎన్నికల కమిషన్‌లోని ముగ్గురు కమిషనర్లు సమాన హోదా కలవారేనని తీర్పు చెప్పింది. ఎన్నికల కమిషన్ నిర్ణయాలు సంపూర్ణ మెజారిటీతో జరగాలని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా శేషన్‌పై కూడా కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఆయన తన సొంత ప్రతిష్ఠను చాటుకోవడం కోసం ప్రయత్నిస్తున్నారనే భావన ఆయన మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూల ద్వారా కలుగుతోందని తెలిపింది. సంయమనం పాటించాలని సుతిమెత్తగా ఆయనను హెచ్చరించింది.

**అందరి చూపూ అటువైపే!**

ఒకరి నుంచి ముగ్గురు స్థాయికి ఎన్నికల కమిషన్ విస్తరించినప్పటికీ, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ప్రజాస్వామికవాదులను, ప్రజా సంక్షేమాన్ని కోరుకునేవారిని తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. అందుకే ఇప్పుడు అత్యున్నత న్యాయస్థానంతో సైతం శేషన్ వంటి సమర్థుడి కోసం అన్వేషిస్తోంది.

# పిల్లల అభ్యసన స్థాయిని బట్టి బోధన

**విజయనగరం:** తరగతుల్లో పిల్లల అభ్యసనా స్థాయిని బట్టి, బోధనా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి చెప్పారు. బడిఈడూ పిల్లలందరూ బడుల్లో ఉండేటట్టుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలపై, విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, కమిషనర్ సురేష్‌కుమార్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

పాఠశాలల్లో 6,7,8 తరగతుల పిల్లలందరూ భాష, గణితం సబ్జెక్టుల్లో కనీస సామర్థ్యాలను సాధించడానికి కృషి చేయడం జరుగుతోందని చెప్పారు. అన్ని సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానాన్ని సాధించడానికి అవసరమైన ప్రణాళికను రూపొందించామన్నారు. పిల్లల స్వభావానికి అనుగుణంగా, వ్యక్తిగత బోధన, అభ్యసన ప్రక్రియలను రూపొందిస్తామన్నారు. అలాగే అభ్యసనలో పిల్లల తల్లితండ్రులను కూడా భాగస్వాములను చేసి, వారి ప్రగతిని ఎప్పటికప్పుడు వివరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరైన అభ్యసన స్థాయిలు లేక, పాఠాలపై ఆసక్తి లేక బడికి దూరమవుతున్న పిల్లలను గుర్తించి, వారిని తిరిగి రప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని వివరించారు. ఆయా ప్రాంతాల్లో చదువుకున్న యువత, వలంటీర్లతో సాయంత్రం లేదా సెలవు దినాల్లో, పిల్లలు పాఠాలను నేర్చుకోవడంలో సహకారాన్ని అందించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బేస్‌లైన్ పరీక్ష ద్వారా పిల్లల స్థాయిలను గుర్తించి, అందుకు అనుగుణంగా ప్రత్యేక అభ్యసనా పద్ధతులను రూపొందించి, భాష, గణితాల్లో కనీస సామర్థ్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠాల బోధనకే కాకుండా, సాధనకు కూడా పీరియడ్లను కేటాయిస్తామన్నారు. పిల్లలకు చదవడాన్ని అలవాటుగా చేసేందుకు ప్రత్యేకంగా ఒక లైబ్రరీ పీరియడ్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠాలను బోధించడమే కాకుండా, పిల్లలతో వ్యక్తిగతంగా చర్చించి, వారికి సంపూర్ణ అవగాహన కల్పించడానికి అవసరమైన చర్యలను కూడా చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్సులో డిఇఓ లింగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# శాసనసభ్యుల ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ శుక్రవారంనాడు బిక్కవోలు టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో రాజమండ్రి క్యాన్సర్ ట్రస్ట్ హాస్పిటల్ వైద్య బృందం వారిచే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అనపర్తి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి, మండల పరిషత్ ప్రెసిడెంట్ కొవ్వూరి జ్యోతిర్మయి, జడ్పిటిసి రొంగల పద్మావతి, బిక్కవోలు పీహెచ్సీ డాక్టర్ రాజీవ్ మరియు వైద్య సిబ్బంది హాజరు కానున్నారు.

# డిసెంబర్ 5న ఢిల్లీలో రాజకీయ పార్టీల అధ్యక్షులతో కేంద్ర ప్రభుత్వం సమావేశం



**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్లో వచ్చే ఎన్నికల్లో జనసేన బీజేపీలను కలుపుకుని ముందుకు వెళ్లాలని అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.. టీడీపీ అధినేత చంద్రబాబు. అయితే ఏపీ బీజేపీ నేతలు తమకు జనసేనతో మాత్రమే పొత్తు ఉంటుందని.. టీడీపీతో ఎట్టి పరిస్థితుల్లోనూ కలవబోమని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టీడీపీ అధినేత చంద్రబాబుకు మరో సువర్ణావకాశం తలుపుతట్టింది. డిసెంబర్ 5న ఢిల్లీలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులతో కేంద్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనుంది. ఇందులో పాల్గొనాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు ఆహ్వానం అందింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఫోన్ చేసి ఈ సమావేశానికి చంద్రబాబును ఆహ్వానించారు. ఇటీవల ఆజాదీ కా అమృత్ మహోత్సవాల సందర్భంగానూ కేంద్రం నుంచి చంద్రబాబుకు ఆహ్వానం అందిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా చంద్రబాబు ప్రధాని మోడీతో సమావేశమయ్యారు. తాజాగా మరోమారు మోడీతో సమావేశమయ్యే అవకాశం రావడం చంద్రబాబుకు సువర్ణావకాశమేనని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్లో వచ్చే ఎన్నికల్లో 2014లో పోటీ చేసినట్టే మూడు పార్టీలు జనసేన, టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేద్దామని కోరే అవకాశం ఉందని అంటున్నారు.కాగా డిసెంబర్ 5 నిర్వహించే సమావేశంలో భారత్లో నిర్వహించే జీ-20 భాగస్వామ్య దేశాల సదస్సుపై చర్చించనున్నారు. ఈ సమావేశంపై వివిధ రాజకీయ పార్టీల సూచనలు అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం తెలుసుకోనుంది.ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో డిసెంబర్ 5న సాయంత్రం 5 గంటలకు ఈ సమావేశం జరగనుంది. జీ-20 దేశాల కూటమికి భారత్ అధ్యక్షత వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇటీవల ఇండోనేషియాలో జరిగిన సదస్సులో ఆ దేశ అధ్యక్షుడు నుంచి ప్రధాని మోడీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

# తోట గరువు స్కూల్ లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్. జి.ఎఫ్ జిల్లాస్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు జి. కే.డి భవాని పర్యవేక్షించారు. ఆమెతోపాటు స్కూల్ గేమ్స్ అర్గనైజింగ్ సెక్రటరీ సి.హెచ్. వెంకటరెడ్డి. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కోట సతీష్, A.అప్పలరాజు , లలిత్ కుమార్ , రవికుమార్ యామిని, రామచంద్ర నాయుడు,రాము జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అండర్ 14 ,అండర్ 17 బాలురు ,బాలికల కు పోటీలు నిర్వహించారు. ఇందులో ఎంపికైన వారు ఉమ్మడి జిల్లా సెలక్షన్స్ లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు తెలియజేశారు.

# తన నిర్ణయం ఏమిటో నారా లోకేష్‌కు తేల్చి చెప్పిన భూమా అఖిల ప్రియ..!!



అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్- పాదయాత్రకు పూనుకున్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం వరకు సుమారు 4,000 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయనున్నారు. రాష్ట్రంలో దాదాపుగా అన్ని నియోజకవర్గాల మీదుగా సాగేలా టీడీపీ అగ్ర నాయకత్వం రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తోంది. వచ్చే సంవత్సరం జనవరి 27వ తేదీన కుప్పంలో తొలి అడుగు వేయనున్నారు నారా లోకేష్. దీనికోసం ఆయన సన్నద్ధమౌతోన్నారు.

ఏడాదికి పైగా.. ఇదివరకు ప్రతిపక్ష నేత హోదాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా ప్రస్థానాన్ని మించిన స్థాయిలో ఇది ఉంటుందని టీడీపీ చెబుతోంది. 2024 ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా నారా లోకేష్ పాదయాత్ర చేయబోతోన్నారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే నాటి వరకు ఈ పాదయాత్ర ద్వారా జనం మధ్యే ఉండనున్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్య వైద్యం వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించనున్నారాయన.

యువనేతల భేటీ.. ఈ నేపథ్యంలో- తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకులు నారా లోకేష్‌ను కలుసుకున్నారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, శ్రీకాకుళం జిల్లా లోక్‌సభ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాజమండ్రి సిటీ శాసన సభ్యురాలు ఆదిరెడ్డి భవాని, ఇతర యువ నాయకులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. సుదీర్ఘంగా మంతనాలు సాగించారు. పాదయాత్రకు సంబంధించిన అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి.

పాదయాత్రలో.. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ కీలక వ్యాఖ్యలు చేశారు. తన నిర్ణయాన్ని ప్రకటించారు. పాదయాత్రలో తాము పాల్గొంటామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులందరూ దశలవారీగా నారా లోకేష్ వెంట సాగుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని ధ్వజమెత్తారు. నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడతామనే ధీమాను ఆమె వ్యక్తం చేశారు.

అన్ని ప్రాంతాల నుంచీ.. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన యువ నేతలందరూ ఒక్కో జిల్లా వారీగా నారా లోకేష్ చేపట్టబోయే పాదయాత్రలో పాల్గొనేలా షెడ్యూల్‌ను రూపొందించుకుంటామని వారు పేర్కొన్నారు. యువ సత్తాను చాటిచెబుతామని ఇతర నాయకులు వ్యాఖ్యానించారు. పార్టీలో పాత, కొత్త మిశ్రమంతో 2024 నాటి సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొంటామని అన్నారు. యువతరాన్ని కదిలించేలా, పార్టీ వైపు మొగ్గు చూపేలా చరిత్రలో నిలిచిపోయేలా నారా లోకేష్ పాదయాత్ర ఉంటుందని చెప్పారు.

వైసీపీ ఎదురుదాడి.. నారా లోకేష్ తలపెట్టిన ఈ పాదయాత్రపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటి నుంచే ఎదురుదాడి మొదలు పెట్టారు. దీనిపై విమర్శలను గుప్పిస్తోన్నారు. పాదయాత్రలో ప్రస్తావించడానికి నారా లోకేష్‌కు ఎలాంటి అంశాలు లేవని గుర్తు చేస్తోన్నారు. తమ ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు సంతోషంగా ఉన్నారని చెబుతున్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, వలంటీర్లు, గ్రామ/వార్డు సచివాలయాల వ్యవస్థలను రద్దు చేస్తానని నారా లోకేష్ చెప్పగలరా? అంటూ సవాల్ చేస్తోన్నారు.

# మనసు పెట్టి పని చేయండి



**విజయనగరం:** పంచాయతీ రాజ్ చట్టాన్ని అమలు చేయడంలో సచివాలయ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ మన రాష్ట్రానికే ప్రత్యేకమని, ఈ వ్యవస్థ తో గ్రామ స్వరాజ్య స్థాపనను సాధ్యం చేయగలమని అభిప్రాయం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం విజయనగరం డివిజన్ కు సంబంధించిన సచివాలయం కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు ఏ.పి సేవ- సిటిజెన్ సర్వీసెస్ పోర్టల్ పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వాస్తవ అధికారాలన్నీ సచివాలయ సిబ్బందికి ఉంటాయని, ఈ అధికారం తో గ్రామాల అభివృద్ధి, విశాల ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే పనులను చేయాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, గ్రామ ప్రయోజనాల పై ప్రజా ప్రతినిధులకు అవగాహన కలిగించి వారితో కలుపుకొని పనులు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ఉద్దేశ్యాలను అర్థం చేసుకుని సక్రమంగా అమలు జరిగేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకం పై దృష్టి పెట్టి నాణ్యమైన భోజనాన్ని అందరికీ అందేలా తనిఖీ చేయాలన్నారు. గ్రామాలకు ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలన్నారు. ఎస్.డబ్ల్యూ.పి.సి కేంద్రాలు, న్యూట్రి గార్డెన్స్, సంతలు, దుకాణాల నిర్వహణ పై దృష్టి పెట్టాలన్నారు. సచివాలయ పరిసరాలు, అదే విధంగా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది మార్క్ గ్రామాల పై పడేలా పని చేయాలన్నారు. స్పందన వినతులు నాన్యంగా పరిష్కరించేయాలన్నారు.. సచివాలయానికి వచ్చే అధికారుల పట్ల, ప్రజా ప్రతినిధుల పట్ల గౌరవంగా ఉండాలని, మర్యాద పూర్వకంగా మాట్లాడాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వమిత్వ కార్యక్రమంలో గ్రామ కంఠాల కు టైటిల్ ఇచ్చే ప్రక్రియ అత్యంత జాగ్రత్తగా జరపాలని తెలిపారు. రెవిన్యూ అధికారుల సహకారం తో పారదర్శకంగా చేయాలన్నారు. మనసు పెట్టి గ్రామాల్లో పని చేయాలని, చేసే పని పట్ల అంకిత భావం ఉంటే సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లో హెల్మెట్స్ వాడాలని, ప్రభుత్వ నిబంధనలను ప్రభుత్వ అధికారులు పాటించి ప్రజలకు చెప్పాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డా.అశోక్ కుమార్, డి.పి.ఓ నిర్మల దేవి, జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ కుమార్ తదితరులు శిక్షణ ఇచ్చారు.

# వ్యవసాయ శాఖ మండల అధికారులుతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** 2022-23 ఖరీఫ్ సీజన్లో వరి పంట కోతకు వచ్చి పంట సిద్ధం చేస్తున్న రైతులు వద్దనుంచి ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వమే నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేందుకు సన్నద్ధమైన సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సమక్షంలో గ్రామీణ వ్యవసాయ సహాయకులు అందరినీ సన్నద్ధత చేసే దిశగా చర్యలు ప్రారంభించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుదవారం సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ధాన్యం పంట కొనుగోలు సన్నద్ధతపై ప్రత్యేక సమీక్షా సమావేశంను మండల వ్యవసాయ శాఖ అధికారి సమక్షంలో 21 సచివాలయంల పరిధిలో గల రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ సహాయకులతో కలిసి ఎమ్మెల్యే నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో వారికి పలు సూచనలు చేస్తూ కొనుగోలు సజావుగా సాగేందుకు దిశా నిర్దేశనం చేయడం జరిగింది.ముందు నుంచే అన్ని గ్రామాలలో గల రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులు పండించిన పంట ఇప్పటికే ఆన్లైన్లో ఈకేవైసి చేయించడం జరిగినది అని దానికి అనుగుణంగా వాలంటీర్లు వారీగా ఎంత మంది రైతులు, ఎంత పంట దిగుబడి వస్తుంది అన్నది ముందస్తుగానే అంచనా వేసుకుని మండల, జిల్లా అధికారులకు సమగ్రమైన వివరాలతో కూడిన జాబితా అందజేయాలి అని, అలానే రైతు భరోసా అందుకున్న ప్రతీ రైతును మీరంతా ప్రత్యక్షంగా కలుసుకుని వారు పండించిన పంటను మరొకసారి అడిగి చేసుకుని పక్కాగా నమోదు చేసి మొత్తం పంట దిగుబడి సమాచారం ప్రభుత్వానికి అందచేసి నట్లు అయితే అందుకు అనుగుణంగా ప్రభుత్వం కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా మొత్తం ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తి స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. మీరంతా గ్రామాలలో వాలంటీర్ల సహాయంతో క్లష్టర్ల వారీగా రైతులకు ముందుగానే కొనుగోలు ప్రక్రియపై అవగాహన సదస్సులు నిర్వహించి వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ఎవరూ కూడా దళారులను నమ్మొద్దు అని, రైస్ మిల్లర్లను ఆశ్రయించవలసిన అవసరం ఇప్పుడు లేదు అని, ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి ప్రతీ గింజను ఒక బస్తా అయినా, వంద బస్తాలు పండించిన సరే ప్రభుత్వ మద్దతు ధర ఒక్కో క్వింటాల్ కి రూ, 2040 /- చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు తెలిపి పూర్తి భరోసా కల్పించాలి అని తెలిపారు. అలానే రైతులు ధాన్యంను నూర్చి అమ్మే ముందు తప్పని సరిగా తేమ శాతం 17% కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలి అని అలా కాకుండా తేమ శాతం ఎక్కువ ఉంటే ధాన్యం ఆరబెట్టాలి అని రైతులకు చెప్పాలి అని తెలిపారు. తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉంది ధాన్యం ఆరబెట్టకుండా నేరుగా ఇచ్చేస్తాము అంటే అందుకు తగ్గట్లు కేజీలు కొట్టడం జరుగుతుంది అన్న విశయం రైతులకు తెలియచేసి వారికి పూర్తి స్థాయి అవగాహన కల్పించి, ధాన్యం సిద్ధం చేసే రైతన్నలకు పూర్తి బరోసా కల్పించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉన్నదని గ్రామ వ్యవసాయ సహాయకులకు, వాలంటీర్లకు ఎమ్మెల్యే తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట కొనుగోలు విషయమై వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామీణ వ్యవసాయ సహాయకులు అందరూ కూడా ముందస్తుగా వ్యవసాయ క్షేత్రంలో పర్యటించి రైతన్నలకు పూర్తి అవగాహన కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థ వంతంగా నిర్వహించాలి అని ఎవరు కూడా తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకోవడం జరుగుతుంది కాబట్టి మీరంతా అప్రమత్తంగా ఉండాలి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అవినాష్, మండల పార్టీ అధ్యక్షులు బి శ్రీరాములు నాయుడు, నాయకులు ఆర్వీ వివిధ రైతు భరోసా కేంద్రాల వివిఏలు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మండల వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐ పోలవరం మండలంలో 'పితాని' పర్యటన

## పలువురికి పరామర్శ



**ముమ్మిడివరం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ పితాని బాలకృష్ణ ఐ పోలవరం మండలం జి ఏమవరం గ్రామంలో అకాల మరణం చెందిన మట్టపర్తి సుబ్బయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో మరణించిన మద్దింశెట్టి సత్యవతి మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అలాగే అనారోగ్యంతో మరణించిన గాలిదేవర లక్ష్మణరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల గుండె పోటు తో మరణించిన అదే గ్రామానికి చెందిన సాధనాల మల్లయ్య కుటుంబ సభ్యులను, సత్యం శెట్టి బాబురావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల అధ్యక్షులు మద్దిం శెట్టి పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి జక్కం శెట్టి బాలకృష్ణ, లంకినపల్లి జమ్మి, వాసంశెట్టి బాబ్జి, పాటి శీను, రాపిరెడ్డి జానీ, కాశిం తాతాజీ, లంకెనపల్లి బుజ్జి, మట్రిశెట్టి శీను, సాధనాల తాతారావు, ఆశేటి సతీష్, రామకృష్ణ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ ఫెస్టివల్ 2022 గోడ పత్రిక విడుదల



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 24న స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరగబోయే పార్వతీపురం మన్యం జిల్లా యూత్ ఫెస్టివల్బి 2022 గోడ ప్రతిని బుధవారం పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు అలజంగి జోగారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ యువతనోత్సవల్లో వివిధ రంగాలకు చెందిన కళాకారులు పాల్గొని తమ ప్రతిభను వ్యక్తపరిచే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. జిల్లాస్థాయిలో ఎంపిక కాబడిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లేందుకు అర్హులవుతారని అక్కడ కూడా విజయం సాధించిన వారిని జాతీస్తాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని కళాకారులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాస్థాయిలో జరిగే ఈ పోటీలకు జిల్లా యువజన సర్వీసుల శాఖతోపాటు ఐఆర్పి డబ్ల్యు సంస్థ వారు ఏర్పాట్లు చేస్తున్నారు.

# టిడిపి శ్రేనులంతా ఎన్నికలకు సిద్ధం కావాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికలకు మనమంతా సిద్ధంగా ఉండాలని,ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ ఆరుకు పార్లమెంట్ ఇంచార్జి, పొలిట్ బ్యూరో సభ్యులు,ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. బుధవారం పార్వతీపురం లయన్స్ కళ్యాణమండపంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంధ్యారాణి మాట్లాడుతూ మన రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి గడ్డుకాలం పట్టుకుందన్నారు. జగన్ సిగ్గుమాలిన సీఎం అని, అటువంటివారిని గద్దె దింపాలని అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని, దీన్ని ప్రజలు గమనించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారం తీసుకొచ్చేందుకు టిడిపి కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో అరాచకాలు, అకృత్యాలు ఎన్నో జరుగుతున్నాయని, వీటన్నింటినీ తిప్పికొట్టే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. మరలా తెలుగుదేశం పార్టీకి పూర్వవైభయం వస్తుందని ఆ దిశగా అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. న్యూస్ పేపర్స్ కు, మీడియాకు ఈ ప్రభుత్వంలో విలువలేకుండా పోయిందన్నారు. ఏనుగుల తరలింపులో పూర్తిగా విఫలమయ్యారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబును మరలా సీఎం ను చేయడమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం టి డి పి అధ్యక్షులు తోయక జగదీశ్వరి,టి డి పి రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 19 నుంచి జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు

## 7,8,9 తేదీల్లో విశాఖలో జోనల్ స్థాయి పోటీలు



**విజయనగరం:** డిసెంబరు 19 నుంచి 21 వరకు తిరుపతిలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జరగనున్నాయని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్లను తన ఛాంబర్లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సంబరాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ముందుగా జోనల్ స్థాయి సాంస్కృతిక పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి, విశాఖపట్నం ఉడా చిల్డ్రన్ థియేటర్లో డిసెంబరు 7,8,9 తేదీల్లో పోటీలు జరగనున్నాయని చెప్పారు. సంప్రదాయ నృత్యరీతులైన కూచిపూడి, ఆంధ్ర నాట్యం, భరత నాట్యం, గాత్రం, జానపద కళారూపాలైన డప్పులు, తప్పెటగుళ్లు, గరగలు, చెక్క భజన, పులి వేషాలు, బుట్ట బొమ్మలు, కాళికా వేషాలు, ఉరుములు, గిరిజన కళారూపాలైన థింసా, కొమ్ముకోయ, సవర, లాంబాడీ విభాగాల్లో జోనల్, రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని చెప్పారు. జిల్లా కళాకారులు ఈ పోటీల్లో పాల్గొని, విజయభావుటా ఎగురవేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఆర్వి ప్రసన్నకుమారి, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు పత్తి కొనుగోలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు పత్తి కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాటన్ ప్రొక్యూర్ మెంట్ సమావేశంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పత్తిని రైతుల నుండి కొనుగోలు చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సాలూరు మార్కెట్ యార్డ్ లో పత్తిని కొనుగోలు చేయడానికి కేంద్రం నిర్దేశించిన ధర కన్నా తక్కువకు కొనుగోలు చేయకూడదని, కాటన్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. రైతులందరూ స్థానిక సచివాలయాలలో సీఎం ఆప్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను జేసీ ఆదేశించారు. రైతులు పత్తి సహజమైన రంగు మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి తడవకూడదని, నాణ్యమైన పత్తిని మాత్రమే సి.సి.ఐ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. పత్తిలో అపరిపక్వమైన కాయలు వేరు చేయాలని, ఎండిన ఆకులు, కాయలు, కొమ్మలు లేకుండా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉన్నప్పుడే రైతులకు మంచి ధర లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.రైతులందరూ ఇ క్రాప్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ లేని రైతులు వ్యవసాయ శాఖ వద్ద ఇ క్రాప్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇ క్రాప్ ఉన్న రైతుల వద్దే కేంద్రం పత్తిని కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.

8 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ:6,380, 9 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ.6,316.20, 10 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ.6,252.40, 11 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ.6188.60, 12 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ.6124.80 గా కేంద్రం మద్దత్తు ధర నిర్ణయించిందన్నారు.

12 శాతం తేమ దాటిన పత్తిని కొనుగోలు చేసే అవకాశం లేదని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రిట్రెడ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఎల్.అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన అగ్నిమాపక అధికారి కె.శ్రీను బాబు, కేంద్ర పత్తి కొనుగోలు ప్రతినిధి పి.ప్రవీణ్ క్యారి, రవాణా శాఖ అధికారి జి.సత్యనారాయణ, కాటన్ ట్రేడర్స్ ప్రతినిధి ఎస్.కణ్ణన్, పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ బి. శ్రీనివాస రావు, సాలూరు వ్యవసాయ మార్కట్ కమిటీ సెక్రటరీ బి.భారతీ, పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వి.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఆపిల్ ఫోన్ అందజేసిన టౌన్ ఎస్ ఐ ప్రకృద్దీన్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం బంగారమ్మ కాలనీ లో వంశీ కృష్ణ పోగొట్టుకున్న ఆపిల్ ఫోన్ ను టౌన్ ఎస్ ఐ ప్రకృద్దీన్ చేధించి పోగొట్టుకున్న వ్యక్తి కి బుధవారం అందజేశారు.పార్వతీపురం పట్టణం బంగారమ కాలనీ నివాసి అయిన గుండ్రెడ్డి వంశీకృష్ణ అను వ్యక్తి యొక్క 75 వేల రూపాయలు విలువచేసే ఆపిల్ ఐఫోన్ నిన్న ఎక్కడో కనిపించకుండా పోగా, నిన్న రాత్రి పాటి మీద చంద్రమౌళి అనే వ్యక్తి అతనికి ఫోన్ దొరకడంతో తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో అప్పగించగా, ఫోన్ యొక్క యజమాని అయిన వంశీకృష్ణ ని పిలిపించి ఈరోజు సదరు ఫోనును చంద్ర మౌళి సమక్షం లో వంశీ కృష్ణ కి పోలీసు స్టేషన్ లో అప్పగించడం అయినది.నిజాయితీగా వ్యవహరించి బాధ్యతగా ఫోనును పోలీసు స్టేషన్ లో అప్పగించిన చంద్రమౌళి ని పోలీసు డిపార్ట్మెంట్ తరపున అభినందించడం జరిగింది.

# రెవిన్యూ సహాయకులు సమస్యలు పరిష్కరించుకోవాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా సుందరయ్య భవనంలో వీఆర్ఏల అధ్యక్షులు. జి ఈశ్వరరావు అధ్యక్షతన మండల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీఆర్ఏల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించడం జరిగినది వీఆర్ఏల సిఐటియు అధ్యక్షులు వై మన్మథ రావు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారసత్వం హక్కు నామినేలకు అవకాశం అర్హులైన వరకు ఉద్యోగ పధోన్నతలు ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. వీఆర్ఏల సమస్యలపై రానున్న రోజులలో పరిష్కారం కొరకు కార్మిక కర్షక ఐక్యతతో బలోపేతం చేయాలని అటెండర్ వాచ్మెన్ కంప్యూటర్ ఆపరేటర్ గా పదోన్నతులు కల్పించాలి. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ కార్యదర్శి కృష్ణారావు రామయ్య తౌడు సుదర్శన సాంబమూర్తి వడ్డీ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న క్రీడా సంబరాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాదికార సంస్థ అద్వర్యంలో ముఖ్యమంత్రి పేరున నియోజగవర్గ స్థాయి జగనన్న క్రీడా సంబరాలను బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, బెలగాం లో మున్సిపల్ చైర్పరుషన్ బి. గౌరీశ్వరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ గౌరీశ్వరి మాట్లాడుతూ ఈ క్రీడా సంబరాల్లో పాల్గొని మనజిల్లాకి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. క్రీడలద్వారా మంచి దేహదారుడ్యం మంచి ఆరోగ్యం తెలివితేటలు సదువులో బాగా రణించ వచ్చునని అంతేకాక ఒక క్రీడాకారుడుకి దేశవిదేశాల్లో మంచి పేరు ప్రఖ్యాతులు రావాలంటే కేవలం ఒక్క క్రీడల వలనే సాధ్యం అని, అందుకే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. విద్యార్థి విద్యార్థినీలు చదువుతోపాటు ఏదో ఒక క్రీడల్లో రాణించడం వలన చదువులు మరియు ఉద్యోగ నియామకంలో ప్రభుత్వం ప్రత్యేక కోటా ఇచ్చి మంచి ప్రోత్సాహం అందిస్తుందనన్నారు. ప్రభుత్వం 50 లక్షల బహుమతితో ప్రోత్సాహం ఇస్తుందని దాన్ని మన జిల్లా క్రీడాకారులు సాధించి తీసుకొని రావాలని ఆమె క్రీడాకారులను కోరింది. జిల్లా ముఖ్య శిక్షకుడు ఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సెలక్షన్స్ వాలీ బాల్ , కబాడీ, క్రికెట్, బ్యాట్ మెంట్ క్రీడాంశాలలో మహిళలు, పురుషుల జట్ల ఎంపిక జరుగుతుందని, మండల స్థాయి లో జరిగిన క్రీడలు ఈ రోజు నియోజకవర్గ స్థాయి జరుగుతాయని జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 30 తేదీవరకు పార్వతి పురంలో జరుగునని, తదనంతరం జోనల్ స్థాయి పోటీలు డిసెంబర్ 6 మరియు 7 తేదీలలో శ్రీకాకుళం, విజయ నగరం , విశాఖపట్నంలలో జరుగుతాయని ఫైనల్స్ డిసెంబర్ 20 వతేదీన పులివెందులలో నిర్వహించడం జగుతుందని తెలిపారు. ఫైనల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా అయిదు లక్షల రూపాయలు ప్రైజ్ మనీ పురుషుల, మహిళల విభాగాలకు అందజేస్తారని, రెండోవ బహుమతి మూడు లక్షల రూపాయలు, మూడవ బహుమతిగా లక్ష రూపాయలు నగదు బహుమతి అందజేయడం అవుతుందని తెలిపారు. మనజిల్లానుంచి అంచనాలకు మించి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, మంచి ప్రతిభ కనబరుస్తున్నారని, మన జిల్లా మొదటి బహుమతి వస్తుందని ఆశిస్తున్నామన్నారు.

ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ కేతిరుపతిరావు. ఎమ్.వాసుదేవరరావు, శ్రీనివాసరావు, బి. రవికుమార్, ఎస్. దాలయ్య, పాఠశాల హెడ్ మాస్టర్ పి. చినరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పెద్దలకు ఘన సత్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గవరపాలెంలో గంగిరేవు చెట్టు సమీపంలోఉన్న ప్రసిద్ధి చెందిన పీలావారిశ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలలో భాగంగా ఆలయం వద్ద గ్రామ పెద్దలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్,భీమర శెట్టి వరహా నూకరాజు, అధ్యక్షులు భీమరశెట్టి వహలక్ష్మి నాయుడు, కార్యదర్శి బుద్ధ శివ, కోశాధికార్లు బుద్ధ బల్లమ్మ నాయుడు, కొణతాల కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శీతాకాలం ఈ డ్రింక్స్ తాగితే.. ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..!



శీతాకాలం.. ఈ సీజన్ అంటే చాలా మంది ఇష్టం. చల్లచల్లని వాతావరణ .. పొగమంచు.. మనసుకు హాయిగా ఉంటుంది. వేసవిలో భగభగ మండే సూర్యుడు.. చలికాలంలో మాత్రం మనోహరంగా ఉంటాడు.చలికాలంలో ఎండలో కూర్చుంటే కలిగే సరదానే వేరు. ఉదయం/సాయంత్రం ఎండలో బాల్కనీలో కూర్చుని వేడి వేడి టీ తాగినా, హాట్ హాట్ సూప్ ఎంజాయ్ చేసినా ఆ కిక్కే వేరు. అయితే.. శీతాకాలంలో ఎముకలు కొరికే చలిని తట్టుకోవాలన్నా, ఈ కాలం మోసుకొచ్చే వ్యాధులను ఎదురించాలన్నా ఇమ్యూనిటీని స్ట్రాంగ్ చేసుకోవాలి. శీతాకాలంలో కొన్ని డ్రింక్స్ తాగితే.. ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఫ్యాట్ టు స్లిమ్ డైరెక్టర్, పోషకాహార నిపుణురాలు, డైటీషియన్ శిఖా అగర్వాల్ శర్మ మనతో కొన్ని హెల్తీ, టేస్టీ డ్రింక్స్ పంచుకున్నారు. ఇవి శీతాకాలంలో బాధపెట్టే జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యల ఉపశమనం కలిగించడంతో పాటు.. రోగనిరోధక శక్తిని పెంచుతాయని శిఖా అగర్వాల్ అన్నారు. ఈ డ్రింక్స్ చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చుతాయి. శీతాకాలంలో టీ/కాఫీకి బదులు వీటిని ట్రై చేయవచ్చని శిఖా అగర్వాల్ అన్నారు. ఈ డ్రింక్స్ తాగితే.. చలికాలంలోనూ వేడిగా అనిపిస్తుంది.

**బాదం పాలు..** శీతాకాలంలో బాదం పాలు తాగితే చాలా మంచిదని శిఖా అగర్వాల్ అన్నారు. బాదం పప్పులో ఉన్న పోషకాలు వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. బాదంలో ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం, కాపర్, మాంగనీస్ వంటి మినరల్స్, ఒమేగా-3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఈ పాలు తయారు చేయడానికి బాదం పొడిని.. పాలలో వేసి కొంతసేపు మరిగించండి. దీని టేస్ట్ పెంచడానికి బెల్లం, కుంకుమపువ్వు యాడ్ చేయండి. ఈ పాలు అందరికీ నచ్చుతాయి.

**గోల్డెన్ మిల్క్..** పసుపులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు వ్యాధులని దూరం చేస్తాయి. దగ్గు, జలుబు, గొంతునొప్పి లాంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు గ్లాసుడు గోల్డెన్ మిల్క్ తీసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. గ్లాసుడు పాలను స్టవ్ మీద పెట్టి చెంచాడు పసుపు, చెంచాడు తేనె, కొద్దిగా నెయ్యి, చిటికెడు మిరియాల పొడి వేసి బాగా కలిపి తక్కువ మంట మీద కాసేపు మరగనివ్వండి. ఈ పాలు పడుకునే ముందు తాగితే చాలా మంచిది. పసుపులో విటమిన్లు, మినరల్స్, మాంగనీస్, ఇనుము, పీచు, విటమిన్ బి6, కాపర్, పొటాషియం ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచుతాయి.

**కాశ్మీరీ కావా..** మీరు ఇప్పటివరకు.. కశ్మీరీ కాఫీ తాగకపోతే మీరు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. శరీరానికి వెచ్చదనాన్ని అందించి వ్యాధినిరోధక శక్తిని పెంచే అద్భుతమైన టీ ఇది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించి జీవక్రియ రేటుని మెరుగుపరుస్తాయి. అలానే ఒత్తిడిని తగ్గించి, శరీరానికి చురుకుదనం పెంచుతాయి. బరువు అదుపులో ఉండాలన్నా, జలుబు తగ్గాలన్నా ఈ చాయ్ తాగాల్సిందే. ఈ టీ నుంచి వచ్చే ఘాటైన పరిమళం ఒత్తిడిని తగ్గించి మెదడుని తేలికపరుస్తుంది. పాన్ వేడి చేసి యాలకులు నలిపి వేయాలి. అందులోనే నీళ్లు పోసి దాల్చిన చెక్క, కశ్మీరీ గ్రీన్ టీ ఆకులూ, ఎండు గులాబీ రేకలూ వేసి మరిగించాలి. చివరగా బాదం పలుకులూ, కుంకుమపువ్వు రేకలూ వేసి వేడి వేడిగా ఎంజాయ్ చేయండి.

**హాట్ చాక్లెట్..** హాట్ చాక్లెట్ పేరు వింటేనే పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నోరు ఊరుతుంది. చలికాలంలో దీన్ని తాగితే.. చాలా మంచిది. శీతాకాలం మన శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. మీ హాట్ చాక్లెట్‌లో దాల్చిన చెక్కను యాడ్ చేస్తే.. మరింత టేస్ట్‌గా, హెల్తీగా మారుతుంది.

**కషాయం..** కషాయం టేస్టీగా ఉండడంతో పాటు మన శరీరానికి తగిన పోషణను అందిస్తుంది. చలికాలంలో వ్యాధులకు దూరంగా ఉండాలంటే ఏలకులు, దాల్చినచెక్క, అల్లం, ఎండుమిర్చి, కొన్ని తులసి ఆకులను నీటిలో వేసి మరిగించాలి. తర్వాత వడపోసి టీలా తాగాలి. దీన్ని రెగ్యులర్‌గా తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**కంజీ వాటర్..** శీతాకాలంలో కంజీ వాటర్ తాగితే ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది. ఇది టేస్టీగా ఉండటంతో పాటు, ఈ డ్రింక్ చాలా హెల్తీ. దీన్ని రెడీ చేయడానికి ఒక కప్పు క్యారెట్ ముక్కలు రెండు కప్పుల నీటిలో వేసి మరిగించాలి, అందులో కొంచెం ఆవ పొడి, ఉప్పు వేయండి. ఈ మిశ్రమాన్ని 3 నుంచి 4 రోజుల పాటు ఎండలో ఉంచండి. ఈ డ్రింక్ తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది.

# ప్రతిరోజూ కొన్ని బాదంపప్పులు- ఆరోగ్యానికి మంచిది



ఆయుర్వేదం నుండి న్యూ ఏజ్ న్యూట్రిషనిస్టుల వరకు అందరూ బాదం పప్పులను తినమని సిఫార్సు చేస్తున్నారు. బాదంలో పోషకాలు పుష్కలంగా ఉన్నందున వాటిని సిఫార్సు చేస్తారు. ఇది శరీర ఆరోగ్యానికి మంచిదని చెబుతారు. రోజూ ఒక బాదం పప్పు తింటే ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతారు. కాబట్టి ఈ విత్తనాలు మానవ ప్రేగులకు మంచివి కావా? ఒక అధ్యయనం ప్రకారం, ప్రతిరోజూ కొన్ని బాదంపప్పులు గట్ ఆరోగ్యానికి ప్రయోజనకరమైన షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్ బ్యూటిరేట్ సంశ్లేషణను మెరుగుపరుస్తాయని చెప్పబడింది. కాబట్టి మీరు రోజూ బాదంపప్పు తినే వ్యక్తి అయితే దాని ప్రాముఖ్యతను తెలుసుకోండి. దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇదిగో.

అధ్యయనం ఏం చెబుతోంది? కింగ్స్ కాలేజ్ లండన్ పరిశోధకుల బృందం గట్ సూక్ష్మజీవుల కూర్పుపై బాదం యొక్క ప్రభావాన్ని పరిశోధించింది. అతని ప్రకారం గట్ మైక్రోబయోమ్ గట్‌లో నివసిస్తున్న వేలాది సూక్ష్మజీవులను కలిగి ఉంటుంది. అవి పోషకాలను జీర్ణం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి మరియు మన జీర్ణక్రియ మరియు రోగనిరోధక వ్యవస్థలతో సహా మన ఆరోగ్యంపై సానుకూల లేదా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి.

గట్ సూక్ష్మజీవులు మానవ ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనే విధానాలపై తదుపరి పరిశోధన ముఖ్యమైనదని ఆయన తెలిపారు. అయినప్పటికీ, కొన్ని రకాల ఆహారాన్ని తినడం వల్ల మన గట్‌లోని బ్యాక్టీరియా రకాలు ఏమి చేస్తాయో సానుకూలంగా ప్రభావితం చేస్తాయి. అధ్యయనాన్ని పరిశీలిస్తే, లండన్లోని కింగ్స్ కాలేజ్ పరిశోధకులు ఈ పరిశోధన కోసం మొత్తం 87 మంది ఆరోగ్యవంతమైన పెద్దలను ఉపయోగించారు. సిఫార్సు చేసిన ఆహారపదార్థాలు తీసుకునేవారు, బాదంపప్పులు తినే వారు, అనారోగ్యకరమైన చిరుతిళ్లు తినే వారు అనే మూడు గ్రూపులుగా వీరిని విభజించారు. ఈ విధంగా బాదంపప్పులతో సహా వివిధ ఆహారాలను పరీక్షించడానికి నాలుగు వారాల సమయం ఇవ్వబడింది.

ఫలితం ఏమిటి? మఫిన్ తినేవారితో పోలిస్తే బాదం తినేవారిలో బ్యూటిరేట్ గణనీయంగా ఎక్కువగా ఉందని పరిశోధకులు కనుగొన్నారు. బ్యూటిరేట్ అనేది చిన్న-గొలుసు కొవ్వు ఆమ్లం, ఇది పెద్దప్రేగు లైనింగ్ కణాలకు ఇంధనం యొక్క ప్రధాన వనరు. ఈ కణాలు ప్రభావవంతంగా పనిచేసినప్పుడు, అవి గట్ సూక్ష్మజీవులు వృద్ధి చెందడానికి సరైన పరిస్థితులను అందిస్తాయి, గట్ గోడ బలంగా ఉంటుంది మరియు లీకేజీ లేదా ఎర్రబడకుండా ఉంటుంది మరియు పోషకాలు గ్రహించబడతాయి. ఈ రకమైన శక్తి పేగుల్లోకి చేరితే కాలేయం సరైన రీతిలో పని చేస్తుంది. అలాగే పేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

బాదంపప్పును ఏ రూపంలోనైనా తినడం వల్ల కీలకమైన పోషకాలు పెరగడం వల్ల వారి పేగు ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధకులు తెలిపారు. మోనోశాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు, ఫైబర్ మరియు పొటాషియం స్థాయిలలో మెరుగుదలలు వస్తాయి. దీంతో పేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

పేగు అంటే ఏమిటి? మన శరీరంలోని జీర్ణవ్యవస్థలో గట్ ఒక ముఖ్యమైన భాగం. మన జీర్ణక్రియలో చిన్న ప్రేగు మరియు పెద్ద ప్రేగు రెండూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ప్రేగు యొక్క పని మన ఆహారం నుండి ఆరోగ్యకరమైన మరియు పోషకమైన పదార్థాన్ని జీర్ణం చేయడం మరియు శరీరం నుండి మిగిలిన పదార్థాన్ని తొలగించడం. ఇది మన శరీరమంతా పోషకాలను రవాణా చేస్తుంది. ఈ సందర్భంలో, ప్రేగులలో సమస్య ఉంటే, అది జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

# గుండె, నరాల సమస్యల ప్రమాదాన్ని నివారించాలంటే... 'ఈ' ఆహారాలు తింటే చాలు!




ప్రతి పోషకం మన శరీరానికి ముఖ్యమైనది. అలాగే, విటమిన్ బి12 శరీరానికి అవసరమైన పోషకం. ఇది ఎర్ర రక్త కణాలు మరియు డిఎన్ఎ ఏర్పడటానికి మాత్రమే కాకుండా, మెదడు మరియు నరాల కణాల సరైన పనితీరు మరియు అభివృద్ధికి కూడా సహాయపడుతుంది. ఈ పోషకం మీ స్థాయిలు తక్కువగా ఉంటే, అది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. కొన్నిసార్లు 'కోలుకోలేని' లక్షణాలకు దారితీస్తుంది. ఈ నీటిలో కరిగే విటమిన్‌ను కోబాలమిన్ అని కూడా అంటారు. ఇది శరీరంలో సహజంగా లేనప్పటికీ, ఈ పోషకాలు అధికంగా ఉండే ఆహారాల నుండి దీనిని పొందవచ్చు.

శాకాహారులు మరియు మాంసాహారులకు విటమిన్ బి12 సమృద్ధిగా ఉండే అనేక ఆహారాలు ఉన్నాయి.

చేపలు సార్డినెస్, ట్యూనా, రెయిన్‌బో ట్రౌట్, సాకీ సాల్మన్ వంటి చేపలలో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది. ఇది మన మెదడు మరియు నాడీ కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రత్యేకమైన ఆహారాల గురించి గొప్ప విషయం ఏమిటంటే, అవి కేవలం %డీ%12లో సమృద్ధిగా ఉండవు, అవి అన్ని ఇతర పోషకాలతో నిండి ఉన్నాయి. అవి ప్రోటీన్ నుండి ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల వరకు భాస్వరం, సెలీనియం మరియు విటమిన్లు ఎ మరియు బి3 వరకు ఉంటాయి. ఈ సీఫుడ్స్ మీకు అద్భుతమైన పోషణను అందిస్తాయి.

ఓస్టెర్ మీరు సీఫుడ్ నుండి విటమిన్ బి12 పోషణను పొందగలిగినప్పటికీ, మీరు ప్రయోజనకరమైన పోషకాలతో నిండిన చిన్న గుల్లలను కూడా తినవచ్చు. విటమిన్ బి12 యొక్క అత్యధిక వనరులలో ఒకటిగా కాకుండా, గుల్లలు అధిక ప్రోటీన్, అధిక ఇనుము మరియు యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి.

గుడ్లు ఒక అధ్యయనం ప్రకారం, ఉడికించిన గుడ్డులో 0.6 మైక్రోగ్రాముల బి12 ఉంటుంది. చాలా వరకు బి12 పచ్చసొన నుండి వస్తుంది కాబట్టి మొత్తం గుడ్లు తినాలి. సాధారణంగా, గుడ్లు పూర్తి ప్రోటీన్ మరియు బి విటమిన్లు, ముఖ్యంగా బి2 మరియు బి12 యొక్క అద్భుతమైన మూలం. ఇది మీ ఆహారంలో చాలా ముఖ్యమైనది.

పాలు మరియు పాల ఉత్పత్తులు పాలు, పెరుగు మరియు చీజ్ వంటి పాల ఉత్పత్తులు విటమిన్ బి12 యొక్క అద్భుతమైన మూలాలు. వాటిలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు A, D, జింక్, పొటాషియం మరియు కోలిన్ ఉన్నాయి. ఇవి మీ మొత్తం ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి.

శాఖాహారులకు తృణధాన్యాలు మీరు శాఖాహారులైతే, బలవర్థకమైన తృణధాన్యాలు కూడా మీకు విటమిన్ బి12కు మంచి మూలం. ఇది కృత్రిమంగా ఉత్పత్తి చేయబడుతుంది మరియు జంతువుల మూలాల నుండి తీసుకోబడలేదు. ఉత్పత్తులు ఆహార బలపరిచే ప్రక్రియ ద్వారా వెళ్తాయి. ఇది ఆహారంలో అసలు లేని పోషకాలను జోడించే ప్రక్రియ.

విటమిన్ బి12 సమృద్ధిగా ఉండే కూరగాయలు మీరు మొక్కల ఆధారిత ఆహారాన్ని అనుసరిస్తే, బచ్చలికూర, బీట్‌రూట్, బటర్‌నట్ స్క్వాష్, పుట్టగొడుగులు మరియు బంగాళదుంపలు వంటి కూరగాయలలో మంచి మొత్తంలో విటమిన్ బి12 ఉంటుంది. అయినప్పటికీ, కూరగాయల మూలాల నుండి పూర్తి స్థాయి పోషకాలను పొందే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అప్పుడు, మీరు సప్లిమెంట్ల గురించి మీ డాక్టర్ లేదా పోషకాహార నిపుణుడితో మాట్లాడాలి.

# ఫుడ్ ను అల్యూమినియం ఫాయిల్ లో చుట్టేస్తున్నారా.. జాగ్రత్త సుమా!



అధిక స్థాయి అల్యూమినియం సమ్మేళనాలు మూత్రపిండాలు, కాలేయం మరియు ఎముకలకు హాని కలిగించవచ్చు అలాగే ఇతర విషయాలతోపాటు న్యూరోటాక్సిక్ డెవలప్‌మెంటల్ డిజార్డర్‌లను కలిగిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు.

అల్యూమినియం ఫాయిల్స్ ఎలా పని చేస్తాయి? అల్యూమినియం ఫాయిల్ ఆహారాన్ని వెచ్చగా ఉంచుతుంది. కానీ రేకును నేరుగా వస్తువు లేదా ఆహారంపై ఉంచడం పెద్దగా సహాయపడదు. దీని వెనుక కారణం ఏమిటంటే, రేకు వస్తువుతో సంబంధం కలిగి ఉంటే, థర్మల్ శక్తి రేకులోనే కదులుతుంది మరియు దూరంగా ఉండవచ్చు. కానీ రేకును ఆహారం నుండి కొద్దిగా దూరంగా ఉంచినట్లయితే, అది ఉష్ణాన్ని సరిగ్గా ప్రతిబింబిస్తుంది. శక్తి మరియు ఆహార తాజాదనాన్ని నిర్వహిస్తుంది. కాబట్టి రేకు మరియు ఆహారం మధ్య సంబంధాన్ని నివారించడానికి, మీరు గాలి పాకెట్‌లను తయారు చేయడానికి బటర్ పేపర్‌ను కొన్ని లేయర్‌లను జోడించి, ఆపై అల్యూమినియం ఫాయిల్ యొక్క చివరి పొరలో ప్యాక్‌ను జోడించవచ్చు. అల్యూమినియం పేలవమైన ఇన్సులేటర్ (వేడిని ప్రసరింపజేయని పదార్థం) కాబట్టి రేకును మరింత ప్రభావవంతంగా చేయడానికి, దానిని (రేకుతో చుట్టబడిన ఆహారం) ఫైబర్‌గ్లాస్ లేదా సిరామిక్ టిఫిన్ బాక్స్‌లలో ఉంచండి. ఇది ఆహారాన్ని ఎక్కువసేపు వేడిగా ఉంచుతుంది. ఇది ఆక్సిజన్ మరియు గాలికి అవరోధంగా పనిచేస్తుంది. ఇది చల్లని లేదా ఘనీభవించిన ఆహారానికి వేడిని బదిలీ చేస్తుంది. బాటమ్ లైన్ ఇది ఆహారం యొక్క ఉష్ణోగ్రతను నిర్వహించడం ద్వారా సహాయపడుతుంది. అది వెచ్చగా లేదా చల్లగా ఉంటుంది.

అల్యూమినియం ఫాయిల్ ప్రమాదాలు అల్యూమినియం ఫాయిల్ ఆహారాన్ని తక్కువ సమయం పాటు వెచ్చగా ఉంచడానికి మాత్రమే ఉపయోగించాలి. అయితే చాలా మంది వ్యక్తులు ఆహారాన్ని ఎక్కువసేపు నిల్వ చేస్తారు. ఇది పరిణామాలను కలిగి ఉంటుంది. ఏదైనా ఆహారం, 7- 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటే లేదా 3-4 గంటల సమయ పరిమితి దాటితే (ఇది సీజన్ మరియు బహిరంగ ఉష్ణోగ్రతలను బట్టి మారవచ్చు) అది బ్యాక్టీరియా పునరుత్పత్తికి వాతావరణాన్ని అందిస్తుంది. కాబట్టి అది బయట ఉండకూడదు. ఆహారంపై అభివృద్ధి చేయబడిన బ్యాక్టీరియా (లిస్టిరియా, స్టాఫ్) కనిపించదు కానీ అది ఫుడ్ పాయిజనింగ్, క్లామీ చర్మం మరియు వాంతులు కలిగించవచ్చు.

మస్లిన్ క్లాత్, ఫుడ్ గ్రేడ్ బ్రౌన్ పేపర్ మరియు ఫుడ్ గ్రేడ్ పార్చ్‌మెంట్ లేదా బటర్ పేపర్‌ను కూడా ఆహారాన్ని చుట్టడానికి ఉపయోగించవచ్చు. అల్యూమినియం ఫాయిల్ తేమ మరియు వాసనను లాక్ చేస్తుంది మరియు ఆహారాన్ని తాజాగా ఉంచుతుంది. అయితే అల్యూమినియం అంశంలోకి వెళ్లిపోతుంది కాబట్టి వేడి మరియు ఆమ్ల ఆహారాలను అల్యూమినియం ఫాయిల్‌లో ఉంచకూడదు.

అల్యూమినియం ఫాయిల్ మీ ఆహారాన్ని వెచ్చగా ఉంచడానికి ఉన్నప్పటికీ, ప్రత్యామ్నాయాలను ప్రయత్నించాలని సూచిస్తున్నారు.

# ఈ మిశ్రమం ఓ వారం రోజులు రాస్తే చాలు..అందంతో నిగనిగలాడిపోతారు



చలికాలం వచ్చిందంటే చాలు వివిధ రకాల సమస్యలు తలెత్తుతుంటాయి. ముఖ్యంగా చర్మ సంబంధిత సమస్యలు ఇబ్బందిగా పరిణమిస్తుంటాయి. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు బంగాళదుంప అద్భుతంగా ఉపయోగపడుతుందంటున్నారు..

చలికాలంలో చర్మ సంరక్షణ చాలా అవసరం. చర్మ సమస్యలకు బంగాళదుంప అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ప్రతి ఒక్కరికీ అందంగా ఉండాలనే ఉంటుంది. అయితే చర్మం రంగు విషయంలో మాత్రం మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఒక్కరూ తమ చర్మం నిగనిగలాడాలని కోరుకుంటారు. ఈ క్రమంలో బంగాళదుంప మంచి ప్రత్యామ్నాయంగా ఉంటుంది. బంగాళదుంపతో చర్మానికి కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం..

**ముఖానికి బంగాళదుంప ఇలా రాయాలి**

**బంగాళదుంప-తేనె**

ముఖం రంగు కళకళలాడేందుకు బంగాళదుంప రసంలో తేనె కలిపి బాగా మిక్స్ చేయాలి. ఆ తరువాత ముఖానికి, మెడకు రాసుకోవాలి. కాస్సేపటి తరువాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఈ ఫేస్‌మాస్క్‌ను రోజూ రాస్తే..చర్మం మృదువుగా నిగనిగలాడుతుంది.

**బంగాళదుంప-నిమ్మకాయ:** బంగాళదుంప, నిమ్మకాయతో చేసిన ఫేస్‌ప్యాక్ రాయడం వల్ల ముఖం చర్మానికి నిగారింపు వస్తుంది. ఈ ప్యాక్ చేసేందుకు 2 స్పూన్ల బంగాళదుంప రసంలో 2 స్పూన్ల నిమ్మరసం, తేనె కలుపుకోవాలి. ఈ మూడింటి మిశ్రమాన్ని ముఖానికి రాసుకుంటే..అందంగా మారుతారు. ముఖం కాంతివంతమౌతుంది. ఇలా ప్రతిరోజూ రాయడం వల్ల ముఖం చాలా క్లీన్ అవుతుంది.

**బంగాళదుంప-టొమాటో :** ముందుగా బంగాళదుంపను బాగా ఉడికించాలి. ఇప్పుడు ఇందులో ఒక స్పూన్ టొమాటో, ఒక స్పూన్ తేనె తీసుకోవాలి. బాగా మిక్స్ చేసుకోవాలి. ముఖాన్ని శుభ్రం చేసుకుని ఈ మిశ్రమాన్ని రాసి మస్సాజ్ చేసుకోవాలి. కాస్సేపటి తరువాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

# చలికాలంలో రోజూ అల్లం పాలు తీసుకుంటే..కలిగే లాభాలు అన్నీ ఇన్నీ కావు తెలుసా



చలికాలంలో సాధారణంగా ఇమ్యూనిటీ వేగంగా పడిపోతుంటుంది. అందుకే వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు సోకుతుంటాయి. వ్యాధుల బారిన పడుతుంటారు. ఈ సమయంలో ఇమ్యూనిటీని పెంచే ఆహార పదార్థాలు తప్పకుండా తీసుకోవల్సి ఉంటుంది.

చలికాలంలో ఇమ్యూనిటీ తగ్గడం వల్ల జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు తరచూ ఎదురౌతుంటాయి. ఈ పరిస్థితుల్లో తీసుకునే ఆహార పదార్థాలు జాగ్రత్తగా ఎంచుకోవాలి. డైట్‌లో ఇమ్యూనిటీ పెంచే పదార్థాలుండాలి. ఈ సమస్యకు అద్భుత పరిష్కారం అల్లం మాత్రమే. చాలామంది అల్లం టీ తాగడం ఇష్టపడుతుంటారు. కానీ అల్లంపాల గురించి ఎప్పుడైనా విన్నారా..అల్లం పాలతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఎందుకంటే ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ వంటి గుణాలు పుష్కలంగా ఉంటాయి. చలికాలంలో అల్లం పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటి..

**చలికాలంలో అల్లం పాలతో కలిగే ప్రయోజనాలు**

**గొంతు గరగర:** గొంతుకు సంబంధించిన సమస్యలకు అల్లం పాలు అద్భుతంగా పనిచేస్తుంది. చలికాలంలో చాలామంది దగ్గు, గొంతులో కఫం, ఇన్‌ఫెక్షన్ సమస్యలతో బాధపడుతుంటారు. ఫలితంగా గొంతులో, ఛాతీలో కఫం పేరుకుపోతుంటుంది. ఈ సమస్యకు అల్లం పాలు అద్భుతమైన పరిష్కారం కాగలదు. నిర్ణీత పద్ధతిలో అల్లం పాలు తాగడం వల్ల చలికాలంలో ఎదురయ్యే దగ్గు, గొంతు సంబంధిత సమస్యలు దూరమౌతాయి. కానీ అల్లం పాలు తాగిన గంట తరువాత నీళ్లు తాగాలి.

**మలబద్ధకం:** కడుపుకు సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతుంటే..అల్లం తీసుకోవడం వల్ల ప్రయోజనముంటుంది. అల్లం పాలు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చలికాలంలో రోజూ అల్లం పాలు తాగితే..మలబద్ధకం, అజీర్తి, యాసిడ్ వంటి సమస్యలు దూరమౌతాయి. మీక్కూడా మలబద్ధకం సమస్య ఉంటే..అల్లం పాలు తాగితే మంచి ఫలితాలుంటాయి.

## బుకర్ ప్రైజ్ అందుకున్న తొలి భారతీయ మహిళా అరుంధతీ రాయ్ పుట్టినరోజు (నవంబర్ 24)



సుజాన్నా అరుంధతీ రాయ్ అరుంధతీ రాయ్గా ప్రసిద్ధి, ఒక భారతీయ రచయిత్రి, ఉద్యమకారిణి. ఈమెకు 1997లో తన రచన ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్కు బుకర్ ప్రైజు. 2002 లో లన్నాన్ సాంస్కృతిక స్వేచ్ఛ బహుమతి ప్రదానం చేయబడింది. బుకర్ ప్రైజు పొందిన మొట్టమొదటి భారతీయురాలిగా చరిత్రకెక్కారు.

ఈమె మేఘాలయ లోని షిల్లాంగ్లో 1961 నవంబరు 24 న జన్మించింది. ఈమె తండ్రి బెంగాలీ, తల్లి సిరియన్ క్రిస్టియన్. ఈమె తన బాల్యం కేరళలో గడిపారు. ఉన్నతవిద్య ఢిల్లీలో చేసారు. అక్కడే తన మొదటి భర్త గెరార్డ్ డాకున్హాను కలిశారు.

రాయ్ తన రెండవ భర్త, సినీ నిర్మాత ప్రదీప్ కిషన్ ను 1984లో కలిసారు, ఇతను నిర్మించిన అవార్డు పొందిన చిత్రం "మస్సీ సాహిబ్". ఈమె నవల "ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్" వల్ల తన ఆర్థిక స్థితి మెరుగు పడింది. ఆ తరువాత ఢిల్లీలోని ఫైవ్‌స్టార్ హోటల్స్ లో 'ఏరోబిక్స్ క్లాసెస్' నడుపుతూ ఢిల్లీలోనే జీవిస్తున్నారు. ఈమె సమీప బంధువు ప్రణ్ణాయ్ రాయ్ ప్రసిద్ధ టీవీ యాంకర్, %చీణు౦% లో ప్రధాన పాత్రధారిగా పనిచేస్తున్నారు . సర్దార్ సరోవర్ డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ, "నర్మదా బచావో" ఆందోళనను సమర్థిస్తూ ఈమె రాసిన "ది గ్రేటర్ కామన్ గుడ్" రచన వివాదాస్పదంగా మారినది.

బుకర్ ప్రైజు 1997లో తన నవల ద గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్కు లభించింది.

లన్నాన్ ఫౌండేషన్ సాంస్కృతిక అవార్డు, తన రచన "ప్రపంచంలోని బలశాలి ప్రభుత్వాలు , కార్పొరేషన్ ల వల్ల దౌర్భాగ్యాలు పొందిన సామాజిక సంఘాలు" కొరకు 2002 లో లభించింది

సిడ్నీ శాంతి బహుమతి మే 2004 లో లభించింది.

సాహిత్య అకాడెమీ అవార్డు 2006 లో, తన రచన వ్యాసాలు ద ఆల్‌జీబ్రా ఆఫ్ ఇన్‌ఫినైట్ నకు లభించింది. కానీ భారత ప్రభుత్వం అమెరికా అడుగుజాడలలో నడుస్తోంది అని ఈ అవార్డు స్వీకరించడానికి నిరాకరించింది.. గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్. ద కాస్ట్ ఆఫ్ లివింగ్. ద ఆల్‌జీబ్రా ఆఫ్ ఇన్‌ఫినైట్ జస్టిస్. "ది గ్రేటర్ కామన్ గుడ్"మొదలగునవి ఈమె రచనలు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108

# దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎల్‌వోల పాత్ర కీలకం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన దోషరహిత ఓటర్ల జాబితాల రూపకల్పన ప్రక్రియలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్‌వోలు) పటిష్ట ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులుబీ రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డా. పి.భాస్కర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డిలతో కలిసి ఓటర్ల జాబితా పరిశీలకులు భాస్కర్.. జిల్లాకు సంబంధించి ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2023 కార్యకలాపాలపై ఈఆర్‌వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా డా. పి.భాస్కర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణలో క్షేత్రస్థాయిలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) చాలా కీలకమని.. బీఎల్‌వోలు బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా, అప్రమత్తతతో పనిచేయడం ద్వారా దోషరహిత ఓటర్ల జాబితాలను రూపొందించవచ్చని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు.. బీఎల్‌వోలకు సరైన మార్గనిర్దేశనం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పురోగతిని సమీక్షించాలని సూచించారు. సమస్యలను సరిగా గుర్తించగలిగినప్పుడే వాటిని సరైన విధంగా పరిష్కరించేందుకు వీలవుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2023లో భాగంగా ఈ ఏడాది నవంబర్ 9న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని.. ప్రస్తుతం దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతోందని తెలిపారు. 2023, జనవరి 5న తుది జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, ప్రచురణ.. ఈ మూడు దశల్లోనూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అర్హత ఉన్న18-19 ఏళ్ల యువతీ యువకులను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు క్షేత్రస్థాయిలో కృషిచేయాలని స్పష్టం చేశారు. ఎలక్టోరల్ పాపులేషన్ (ఈపీ) నిష్పత్తిని పెంచేందుకు ఓటరు నమోదు అధికారులు కృషిచేయాలని, ఇందుకు పోలింగ్ స్టేషన్ల వారీగా సమీక్షించాలన్నారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏ)లను నియమించాలని... మండలస్థాయిలో బీఎల్‌వో, బీఎల్ఏలతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం ద్వారా ఓటర్ల జాబితాల రూపకల్పనలో మెరుగైన ఫలితాలు ఉంటాయని డా. పి.భాస్కర్ పేర్కొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్)-2023లో భాగంగా ఈ ఏడాది డిసెంబర్ 26 నాటికి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితా జిల్లా పరిశీలకులు సమీక్షా సమావేశంలో చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని స్వచ్ఛమైన, దోషరహిత జాబితాల రూపకల్పనకు కృషిచేయనున్నట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు బీవీ రమణ, జె.సీతారామారావు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథంబీ రాజకీయ పార్టీల ప్రతినిధులు గదులు సాయిబాబు (తెదేపా), గట్టి సత్యనారాయణ (భాజపా), సబ్బారపు అప్పారావు (బీఎస్‌పీ), ఆకుల వెంకట రమణ (కాంగ్రెస్) తదితరులు హాజరయ్యారు.

## షాపుల వేలంలో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని జీవీఎంసీ షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు పేరు మార్పులలో, షాపులు వేలంలో జరిగిన అవినీతిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు డిమాండ్ చేశారు.

జీవీఎంసీ అనకాపల్లి పరిధిలో జీవీఎంసీ షాపులు గుత్తేదారులకు కట్టబెట్టడంలో పూర్తిగా అవినీతి జరిగిందని పైడారావు అన్నారు

రాజా థియేటర్ పక్కన ఉన్న షాపులలో రెండు షాపులను ఒక షాపుగా మున్సిపల్ రూల్స్ కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసుకోవడమే కాక షాప్ కి వెనుక ఉన్న స్టేడియం గోడను కూడా పగలగొట్టి బయట వంటలు కూడా చేస్తున్నా అధికారులు తమకేమీ పట్టనట్టు చోద్యం చూస్తున్నారు అని అన్నారు. ఈ విషయమై ఫిర్యాదులు చేసిన మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు అంటే అక్కడ ఎంత అవినీతి జరిగిందో ఆలోచించాలి అన్నారు.మున్సిపల్ కమిషనర్ కి ప్రజా సంఘాల ద్వారా స్వయంగా ఫిర్యాదు చేస్తే చూసి నోటీసు ఇస్తామనడంచాలా విచారకరమని అన్నారు. మున్సిపల్ షాప్ అద్దెకిచ్చినప్పుడు కొన్ని నిబంధనలు ఉంటాయని నిబంధనలను వ్యతిరేకిస్తే ఆ షాప్ యజమానిపై చర్యలు తీసుకునే అధికారం మున్సిపల్ అధికారులకు ఉందన్నారు. మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్టు పట్టించుకోకపోవడంతో ఈ విషయం అనేక విమర్శలకు తావిస్తోందన్నారు.

ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కళ్ళు తెరిచి నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పైడారావు కోరారు.

## అంగన్వాడీలో చాపలు అందజేత



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** చైల్డ్ ఫండ్ ఆధ్వర్యంలో వలసపాకల,వాకలపూడి,సూర్యారావుపేట గ్రామాలలో గల అంగన్వాడీ సెంటరులలో పిల్లలకు 300ల గిన్నెలు,45 చాపలు అందజేసారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ కో-ఆర్డినేటర్ రవికుమార్, రత్నకుమారి, ప్రియాంబిక, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలోని పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికే కేంద్ర ప్రభుత్వము పంచాయతీలకూ ఇస్తున్న నిదులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దారి మళ్లిస్తున్నాడాని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం గవరపాలెం లోనున్న తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కేంద్రం పంచాయతీలకు ఇస్తున్న నిధులు జగన్ రెడ్డి బినామీల జేబుల్లోకి వెళ్తున్నాయని అన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నినాదానికి వైకాపా పాతర వేసిందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ ను వదిలి గ్రామాలలో పర్యటిస్తే ప్రజలు పడుతున్న భాధలు తెలుస్తాయని అన్నారు. వైకాపా ప్రభుత్వం దారిమళ్లించిన 8600కోట్ల రూపాయలను తక్షణమే ఆయా పంచాయతీలకు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.జగన్ రెడ్డి పాలనంతా దోచుకోవడం- దాచుకోవడమే అని అన్నారు. పంచాయితీల నిధులు లాగేసుకుంటే గ్రామాల అభ్రుద్ధి ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. నిధుల లేమి వలన గ్రామాలలో పరిశుభ్రత లేక సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని అన్నారు. గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ కూ కూడ డబ్బులు లేకుండా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, పచ్చికూరా రాము, మండల తెలుగు యువత అద్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే జేఈఈ మెయిన్ నోటిఫికేషన్



దేశంలోని ప్రఖ్యాత విద్యా సంస్థల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్ 2023 పరీక్షకు తేదీల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు అలర్ట్. వచ్చే వారం లోపే దీనికి సంబందించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్టు సమాచారం. జేఈఈ మెయిన్ 2023 నోటిఫికేషన్ ఈ వారంలో విడుదల చేసే అవకాశంలేదని, వచ్చే వారంలో (నవంబర్ 30నాటికి) పరీక్ష తేదీలు వెల్లడించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు పేర్కొన్నట్టు వార్తలు వస్తున్నాయి. అలాగే, జేఈఈ మెయిన్ 2023 తొలి విడత జనవరిలో, రెండో విడత ఏప్రిల్‌లో నిర్వహించే అవకాశం ఉంది. ఒకవేళ ఈనెల 30లోగా నోటిఫికేషన్ వస్తే తొలి విడత పరీక్షకు వెనువెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలుకానుంది. అయితే, ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల ఓ ఫేక్ నోట్ సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేసిన నేపథ్యంలో అప్‌డేట్స్ కోసం ఎప్పటికప్పుడు jeemain.nta.nic.in వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**తొలి సెషన్ ఏప్రిల్‌లో పెట్టాలంటూ పలువురి విజ్ఞప్తి**

మరోవైపు, జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్ష జనవరిలో జరుగుతుందన్న వార్తలపై పలువురు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనవరిలో నిర్వహించొద్దంటూ సామాజిక మాధ్యమాల వేదికగా ఎన్‌టీఏ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తొలి విడత జేఈఈ మెయిన్ 2023 పరీక్షను ఏప్రిల్‌లో నిర్వహించాలని కోరుతూ ట్వీట్లు చేస్తున్నారు. జనవరి-ఫిబ్రవరిలో ఇతర పరీక్షలు ఉన్నందున రివిజన్‌కు సమయం కుదరదని పేర్కొంటున్నారు. అలాగే, 12వ తరగతి సిలబస్ కూడా ఇంకా పూర్తి కాలేదని, విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకోవాలంటూ Jeemainsinapril పేరిట హ్యాష్‌టాగ్‌తో ట్విటర్ వేదికగా కోరుతున్నారు. దీంతో పాటు ఈ ఏడాది అనేక బోర్డులు బోర్డు పరీక్ష ప్రాక్టికల్స్ కూడా జనవరిలోనే ప్రారంభిస్తున్నాయి. గతేడాది తొలి విడత జూన్ 20- 29 తేదీల మధ్య జరగ్గా.. రెండో సెషన్ పరీక్షను జులై 21- 30 తేదీల మధ్య నిర్వహించారు. ఈ రెండు విడతలకు 10.26లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 9,05,590 మంది పరీక్షలు రాసిన విషయం తెలిసిందే.

దేశంలోని ట్రిపుల్ ఐటీలు, ఎన్ఐటీ, ఇతర విద్యా సంస్థల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏటా నిర్వహిస్తోన్న జేఈఈ మెయిన్ పరీక్షలను దాదాపు 10లక్షల మంది విద్యార్థులు రాస్తుంటారు. వీరిలో టాప్ స్కోర్ సాధించిన 2.5లక్షల మంది విద్యార్థులకు ప్రఖ్యాత సంస్థలైన ఐఐటీల్లో ప్రవేశాలకు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తున్నారు.

## ఆస్పత్రి బెడ్‌పై 'ప్రేమదేశం' అబ్బాస్..



'ప్రేమదేశం' సినిమాతో అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్ ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ సంపాదించుకున్న నటుడు అబ్బాస్ కొన్నాళ్ల నుంచి నటనకు దూరమైన ఆయన ఓ హాస్పిటల్ బెడ్‌పై కనిపించడంతో సోషల్ మీడియా వేదికగా అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ఫేవరెట్ హీరోకి ఏం జరిగిందంటూ ఆరా తీస్తున్నారు. ఏమైందంటే.. అబ్బాస్ ఈ ఆగస్టులో (న్యూజిలాండ్‌లో) బైక్ పై నుంచి కిందపడడంతో ఆయన కుడి కాలికి గాయమైంది. కొన్నాళ్లు మెడిసన్ వాడుతూ విశ్రాంతి తీసుకోగా.. ఈ నెల 18న వైద్యులు ఆయన కాలికి శస్త్ర చికిత్స చేశారు. అదే రోజు అబ్బాస్ తన ఫేస్‌బుక్ ఖాతా ద్వారా ఈ విషయాన్ని తెలియజేస్తూ బెడ్‌పై ఉన్న ఫొటోని పంచుకున్నారు. ఆ ఫొటో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. "హాస్పిటల్‌లో ఉన్నంతసేపు ఇబ్బందిగా ఫీలయ్యా. నా భయాన్ని అధిగమించి, ధైర్యం తెచ్చుకొన్నా. నేను ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థించిన వారందరికీ కృతజ్ఞతలు" అని సర్జరీ పూర్తయిన తర్వాత అబ్బాస్ తెలిపారు.

తొలి సినిమా 'ప్రేమదేశం' సూపర్‌హిట్‌కావడంతో అబ్బాస్‌కు తమిళం, తెలుగుతోపాటు మలయాళం, కన్నడ, హిందీ పరిశ్రమల్లో వరుస అవకాశాలొచ్చాయి. హీరోగానేకాకుండా కీలక పాత్రల్లోనూ నటించి మెప్పించారాయన. 'రాజహంస', 'రాజా', 'నీ ప్రేమకై', 'అనగనగా ఒక అమ్మాయి', 'కృష్ణబాబు', 'శ్వేతనాగు', 'నరసింహ', 'అనసూయ' తదితర చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించిన అబ్బాస్ రీ ఎంట్రీ కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. 2015లో ఇండస్ట్రీకి దూరమైన అబ్బాస్.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా న్యూజిలాండ్‌లో స్థిరపడ్డారు.



ఆంధ్ర ప్రదేశ్ లో ఖాళీగా ఉన్న 3000 సహాయ ఆచార్యులు పోస్టులను భర్తీ అయ్యేలా చూడాలని కోరారు. ఓపెన్ జిమ్ దివ్యాంగుల కొరకు ఒకటి ఏర్పాటు అయ్యేలా చూడాలని కోరారు. దివ్యాంగుల కొరకు హోమ్ నిర్మించాలని జేడీ లక్ష్మీనారాయణ, మాజీ సీబీఐ, డైరెక్టర్‌ని కలిసిన డా. ఎం.సురేష్ మీనన్ కో-ఆర్డినేటర్, ఏపీ డాక్టోరల్ ఫోరమ్ విన్నవించారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కలిశారు.

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)**

## జెరూసలెంపై ఉగ్రదాడి..

యూదుల పవిత్ర స్థలమైన జెరూసలెంలో వరుస పేలుళ్లు చోటు చేసుకొన్నాయి. ఇప్పటి వరకు రెండు చోట్ల పేలుళ్లు జరగ్గా.. 14 మందికిపైగా గాయపడినట్లు టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ పత్రిక పేర్కొంది. తొలి పేలుడు రద్దీగా ఉండే సెంట్రల్ బస్‌స్టేషన్‌లో బుధవారం ఉదయం చోటు చేసుకొంది. ఈ ఘటనలో ఏడుగురికిపైగా గాయపడగా.. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. ఇజ్రాయెల్ పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. బస్‌స్టాప్‌లో నిలిపి ఉంచిన ఓ ద్విచక్రవాహనంలో అమర్చిన బాంబు పేలినట్లు ఓ మీడియా కథనం పేర్కొంది. ఇది ఉగ్రదాడి అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు.

తొలి పేలుడు జరిగిన కొద్ది సేపటికే రామోట్ జంక్షన్‌లోని ఓ బస్సు వద్ద మరో పేలుడు చోటు చేసుకొంది. దీనిలో ప్రాణనష్టం వివరాలు తెలియాల్సి ఉంది. ఈ వరుస పేలుళ్ల కారణంగా జెరూసలెంలోకి వెళ్లే రోడ్ వన్‌ను మూసివేశారు. టెల్ అవీవ్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను మళ్లించారు. ఇజ్రాయెల్ పబ్లిక్ సెక్యూరిటీ మంత్రి ఇట్మార్ బెన్ మాట్లాడుతూ ఘటనా స్థలానికి బయల్దేరానని పేర్కొన్నారు. ఈ పేలుళ్లతో ఇంతిఫాదా (తిరుగుబాటు) సమయం మళ్లీ వచ్చినట్లు అనిపిస్తోందన్నారు. కఠినంగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.

# రూ. 52 కోట్ల అప్పు తీర్చేందుకు.. మాంసం విక్రయిస్తున్న బిలియనీర్

బండ్లు ఓడలు.. ఓడలు బండ్లు అవ్వడం అనే నానుడి వినే ఉంటారు. తన వ్యాపార సామ్రాజ్యం దివాలా తీయడంతో చైనాలోని ఓ వ్యక్తికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. తన ఓడ.. బండి కావడంతో అతడేమీ దిగాలు పడిపోలేదు. తన ఆస్తులు అమ్మగా మిగిలిన రూ.52 కోట్ల అప్పు తీర్చడానికి మాంసం అమ్ముకుంటున్నాడు.

చైనాకు చెందిన తాంగ్‌జియన్(52) విజయవంతమైన వ్యాపారవేత్త. రెస్టారంట్ల వ్యాపారంలో తన ఉనికి చాటుకున్నారు. 36 ఏళ్ల వయసుకే కోట్ల రూపాయల వ్యాపారాన్ని వృద్ధి చేశారు. ఈ క్రమంలో 2005లో ల్యాండ్‌స్కేప్ ఇంజనీరింగ్ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి ఆయనకు కష్టకాలం మొదలైంది. ఆ వెంచర్‌లో పెట్టుబడి భారీ నష్టాలను మిగిల్చింది. దాంతో ఆయన తన రెస్టారంట్లు, ఇళ్లు, కార్లు అమ్ముకోవాల్సి వచ్చింది. ఉన్నదంతా ఊడ్చి అప్పులు కట్టేశారు. అయినా సరే ఇంకా రూ.52 కోట్లు అప్పు మిగిలిపోయింది. దాంతో మాంసంతో తయారు చేసిన ఆహారపదార్థాల విక్రయం మొదలుపెట్టారు. హాంగ్‌ఝౌలోని ఓ వీధిలో దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

'నేను అమ్మే మాంసాహారంలో ఎలాంటి పిండి ఉండదు. ఇది అచ్చంగా మాంసమే. పార్కులు, మార్కెట్లలో విక్రయించేదానితో పోలిస్తే.. ఇది ఎంతో సురక్షితమైనది' అని తన వ్యాపారం గురించి ప్రచారం చేస్తున్నారు. అలాగే కోటీశ్వరుడి స్థాయి నుంచి ఒక వీధి వ్యాపారిగా మారాల్సి వచ్చిన పరిస్థితిపై స్పందిస్తూ..'ప్రతి ఒక్కరు సవాళ్లతో కూడిన జీవితాన్ని గడుపుతుంటారు. ఎన్నో కష్టనష్టాలను చవిచూస్తుంటారు. అయితే ఓటమిని అంగీకరించకూడదనే స్ఫూర్తి కలిగిఉండాలి' అంటూ ఆశావాదంతో మాట్లాడారు. జీవితం పెట్టిన పరీక్షలను ఎదుర్కొంటోన్న ఆయన స్టోరీ చైనాలో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఆయన ప్రస్తుత వ్యాపారం అక్కడ ట్రెండ్ అవుతోంది.

# విశాఖ నుంచి విజయవాడకు తిరుగుపయనమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం విశాఖ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్లో తిరిగి మద్యాహ్నం గం.02.38 ని లకు విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. అనంతరం విశాఖ నుంచి విజయవాడ కు గం.02.41 ని లకు ప్రత్యేక విమానంలో తిరుగు పయనమయ్యారు. వారికి రాష్ట్ర మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ,ఎంపీలు ఎంవివి సత్యనారాయణ , బి .వి .సత్యవతి , జి . మాధవి , మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డా . ఎ . మల్లికార్జున , విఎంఆర్డిఎ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల, పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ , జీవీఎంసీ కమీషనర్ రాజాబాబు , డిప్యూటీ పోలీస్ కమీషనర్ సుమిత్ సునీల్ గరుడ్ ,ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు ఎయిర్ పోర్టుకు చేరుకొని ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.



# సింగపూర్ లో ఎన్నారైలతో సమావేశమైన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింగపూర్ లో 12 వ సౌత్ ఏసియా ఇన్వెస్ట్మెంట్ ఫోరం సదస్సుకి హాజరైన రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సింగపూర్ లో ఏపీఎన్ఆర్టిఎస్ కోఆర్డినేటర్ పిల్లి సంతోష్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో వైఎస్సార్సీపీ మద్దతు దారులైన ఎన్ఆర్ఐ తో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎన్నారైలు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేసారు. రానున్న ఎన్నికలలో కూడా అదే మద్దతును కొనసాగించాలని కోరారు. అంతక ముందు ఏపీఎన్ఆర్టిఎస్ కోఆర్డినేటర్ పిల్లి సంతోష్ కుమార్ రెడ్డి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ లో కూడా వైఎస్సార్సీపీ విజయం సాధిస్తుందని అన్నారు.

ఏపీలో వివిధ వర్గాలకు మేలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దార్శనికత గురించి కూడా ఆయన వివరించారు. వైఎస్ఆర్సిపి సింగపూర్ ఎన్నారైల కృతజ్ఞతలతో విందు తర్వాత కార్యక్రమం ముగిసింది.



# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ స్వామి వివేకానంద అనాథాశ్రమం వన్ టౌన్ పాత లక్ష్మి టాకీస్ ఎదురుగా ఉన్న వివేకానంద ఆశ్రమంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 97వ జన్మదిన వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన పెద్దలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు సత్య సాయి బాబా వారి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం కేక్ కట్ చేసి అనాథలకు వృద్ధులకు పండ్లు దుప్పట్లు పంచిపెట్టారు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గంటల శీను బాబు .మరియు ద్రోణ శ్రీవత్స వైఎస్ఆర్సిపి యూత్ లీడర్ పి .నారాయణ. డాక్టర్ జహీర్ అహ్మద్. డాక్టర్ నండూరి రామకృష్ణ గవర్నర్ వాల్టర్ క్లబ్. కమల్ బేడి పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వర్కర్స్ క్లబ్. కెవి శర్మ. పి రవిశంకర్. గౌతమ్ దేవ్. వి విశ్వేశ్వరరావు. గూడూరి సూర్య ప్రకాష్ శర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెనకబడిన వర్గాల అభివృద్ధే బీజేపీ లక్ష్యం

**పాడేరు , (విశాఖ సమాచారమ్):** ఎటపాక మండలం లో జిల్లా ఎస్సి మోర్చా ఇంచార్జి రవికుమార్ పెనుమాక అధ్వర్యంలో బీజేపీ బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం బీజేపీ పార్టీ దేశంలో వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని రవికుమార్ అన్నారు. ఎటపాక మండలంలోని నెల్లిపాక గ్రామ పంచాయతీ లో నెల్లిపాక, బొట్లగుంట, వీరయి గూడెం, నర్సింగ్ పేట,గోగుపాక, బుట్టాయి గూడెం, గ్రామాల్లో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో పర్యటించారు. ఉచిత బియ్యం సెప్టెంబర్ నెలనుండి ఇవ్వలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం లో ఆరు రోజుల పని చేసినా మూడు రోజుల కు మస్తర్లు వేసి చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఉచిత బియ్యం నెల నెల అందేలా ఉపాధి నిధులు మంజూరు చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షుడు చింత దుర్గారావు, బీజేపీ మండల అధ్యక్షుడు మోదుగుల పెరమయ్యా, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జయమ్మ,, మండల బీజేపీ ప్రధాని కార్యదర్శి రాజు రమేష్ నెల్లిపాక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# 6వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ డిపార్ట్ మెంట్ క్రీడల్లో విశేష ప్రతిభ చూపిన క్రీడాకారులకు అభినందనలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గుంటూరులో నిర్వహించిన 6వ రాష్ట్ర స్థాయి రెవెన్యూ డిపార్ట్ మెంట్ క్రీడల్లో విశేష ప్రతిభ కనపరచిన ఉద్యోగస్తులను అభినందిస్తూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి మూలకారణమని, నిత్యం తీవ్ర పని ఒత్తిడితో ఉండే ఉద్యోగస్తులకు క్రీడలు చక్కటి ఉత్తేజభరితమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందిస్తాయని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ K. S. విశ్వనాథన్ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడలలో పాల్గొని ప్రతిభ కనపరచిన ఉద్యోగస్తుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరలోనే జిల్లా స్థాయిలో రెవిన్యూ క్రీడలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్. శ్రీనివాస మూర్తి, విశాఖపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి ఎండి. హుసేన్ సాహెబ్, వీఎంఆర్డీఏ సెక్రటరీ టి. వేణుగోపాల్, జిల్లా పౌరసరఫరాల అధికారి కె. సూర్య ప్రకాష్ రావు, ఎపిఆర్ఎస్ఎ విశాఖ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎ. త్రినాద రావు, ఎపిఆర్ఎస్ఎ విశాఖ జిల్లా కార్యదర్శి సిహెచ్.వి. రమేష్, ఎపిఆర్ఎస్ఎ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి.వి. రత్నం, ఎపిఆర్ఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి డి. రాజేంద్ర వర్మ, ఎపిఆర్ఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి బి.వి. రాణి, జి. రాజేష్, కె. అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై కంట్రోల్ రూము ఏర్పాటు



విజయనగరం, నవంబరు 23 : జిల్లాలో అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టామని, ఇప్పటికే పలుచోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. ధాన్యం రవాణా బాధ్యత కూడా ప్రభుత్వానిదేని, రైతుల కళ్లాలవద్దే కొనుగోలు చేయడం జరుగుతుందని జెసి స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు, ఫిర్యాదులను స్వీకరించేందుకు జిల్లా పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉదయం 8 గంటలు నుంచి రాత్రి 8 గంటలు వరకు పనిచేసే ఈ కంట్రోల్ రూము నంబరు 8978975284 కు రైతులు సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

రైతులకు మద్దతు ధర చెల్లించడానికి జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు జెసి వివరించారు.

వరి సాదారణ రకము క్వింటాలుకు రూ.2040, గ్రేడ్-ఏ రకము : రూ.2060గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రస్తుత పంట అంచనాలు ప్రకారం, సుమారు 4.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో ఇప్పటికే మూడుసార్లు శిక్షణ ఇచ్చి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు

కావలసిన పరికరాలను ఇప్పటికే అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చెయ్యటం జరిగిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రముల ద్వారా ధాన్యము విక్రయించాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కోసం అవసరమయ్యే గోనెసంచులు, హమాలీలు మరియు ధాన్యం రవాణ కొరకు వాహనాలను కూడా ప్రభుత్వమే ఏర్పాటుచేస్తుందని తెలిపారు. ఒకవేలా రైతులే వాటిని భరిస్తే, గోనేసంచికి రూ.3.39పై, రవాణాకి 8 కిలోమీటర్లు వరకు టన్నుకు రూ.295, హమాలి చార్జీలకు క్వింటాకు రూ.25 చొప్పున లెక్కకట్టి, మద్దతు ధరతోపాటుగా నేరుగా రైతుల ఖతాలకే జమచేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు అవసరమయ్యే గోనె సంచులను జిల్లాలో ఉన్న రైతు భరోసా

కేంద్రాలకు సరఫరా చెయ్యటం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 3 లక్షల గోనె సంచులను రైతుల సౌకర్యార్థం సరఫరా చెశామని చెప్పారు. రైస్ మిల్లర్ల ద్వారా కూడా గోనె సంచులను సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఆర్బికెలు, రైస్ మిల్లుల నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు కోసం తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంఏఓ, సిఎస్డిటిలు, డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్లచే మండల స్థాయి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చెయ్యటం జరిగిందని జెసి తెలిపారు. మిల్లర్లు, దళారులు ప్రమేయం లేకుండా కొనుగోలు ప్రక్రియలో కొత్త మార్పులు చేసి, ధాన్యం సేకరణ చెయ్యటం జరుగుతోందని తెలిపారు. రైతులకు మద్దతు ధర చెల్లించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను చేపట్టిందని, దళారులు, మిల్లర్లను ఆశ్రయించకుండా, తాము పండించిన ధాన్యాన్ని రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించాలని జెసి అశోక్ కోరారు.

# వాల్‌మార్ట్ స్టోర్‌లో మేనేజర్ కాల్పులు

వర్జీనియా: అగ్రరాజ్యం అమెరికా మరోసారి కాల్పులతో దద్దరిల్లింది. వర్జీనియాలోని ప్రముఖ వాల్‌మార్ట్ స్టోర్‌లో దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఆ తర్వాత తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో ఆరుగురు మృతిచెందగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. నిందితుడు అదే స్టోర్‌లో పనిచేస్తోన్న మేనేజర్‌గా తెలుస్తోంది.

అమెరికా కాలమానం ప్రకారం.. మంగళవారం రాత్రి స్టోర్ మేనేజర్ బ్రేక్ రూంలోకి చొరబడి అక్కడున్నవారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. దాదాపు 35-40 నిమిషాల పాటు జరిపిన ఈ కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు అక్కడికి చేరుకునేసరికి నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. అమెరికాలో ఇటీవల కాలంలో జరిగిన భీకర కాల్పుల ఘటన ఇదేనని పోలీసులు తెలిపారు. ఘటనపై వాల్‌మార్ట్ సంస్థ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించింది.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.